Volume XVII
No. 2

12th August, 1958
(Tuesday)

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Part-II.— Proceedings other than Questions and Answers.

## CONTENTS.

| | PAGES |
|---|---|
| Announcements re : | ... 65-66 |
| — Committee on Government Assurances | ... |
| — Committee on Petitions | ... |
| Papers laid on the Table of the House | ... 66-67 |
| — Annual Report and the Accounts of the Andhra Pradesh State Financial Corporation for the year 1957—58. | ... |
| — Andhra Pradesh Land Revenue (Surcharge) Rules, 1958. | ... |
| — Amendments to the Andhra Land Revenue (Additional Wet Assessment) Rules, 1957. | ... |
| — Notification No. III appended to G. O. (MS) No. 1/02 LA dated 21st July, 1958 | ... |
| — Amendment to the Andhra Pradesh General Sales Tax Rules, 1957 under Sub Section (4) of Section 38 of the Andhra Pradesh Sales Tax Act, 1957. | ... |
| — Amendment to the Andhra Pradesh General Sales Tax Rules, 1957 under Sub Section (4) of Section 39 of the Andhra Pradesh General Sales Tax Act, 1957. | ... |
| Adjournment Motions re :— | ... 67-69 |
| — Superseding the Tenali Municipality—Not admitted | ... |
| — Grave and Miserable Condition of the people in Srikakulam District—Not admitted | ... |
| — Famine in the dry region of Nellore District —Not admitted | ... |
| — Failure to publish and accept the recommendations of the Hanumantha Rao Committee | ... |
| Motion on Address by the Governor — Discussion not concluded | ... 69-124 |

NOTE :— * at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed by The Hyderabad Bulletin Press, Secunderabad
For The Director, Government Printing Press, Hyderabad—A. P.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

**(Part II—Proceedings other than Questions and Answers)**

**OFFICIAL REPORT.**

Second day of the Seventh Session of the
Andhra Pradesh Legislative Assembly

**ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

Tuesday, the 12th August, 1958.

**The House met at Half Past Eight of the Clock.**

[Mr Speaker in the Chair]

QUESTIONS AND ANSWERS

(See Part I)

## *ANNOUNCEMENTS RE:*
## *Committee on Government Assurances.*

*Mr. SPEAKER:* I am to announce to the House that under Rule 202-B of the Andhra Pradesh Legislative Assembly Rules, I nominate the following members to the Committee on Government Assurances for one year :—

1. Sri M. R. Appa Rao
2. Srimati Masuma Begum.
3. Sri Vasudeo Krishnaji Naik.
4. „ L. Lakshmana Das.
5. „ P. Basi Reddy.
6. „ Ravi Narayana Reddy.
7. „ R. B. Ramakrishna Raju.

I appoint Sri Vasudeo Krishnaji Naik as Chairman of the Committee.

## *Committee on Petitions*

*Mr. SPEAKER:* I am to announce to the House that under Rule 212-B (1) of the Andha Pradesh Legislative Assembly Rules, I nominate the following members to the Committee on Petitions for the Seventh Session :—

1. The Deputy Speaker (CHAIRMAN).
2. Srimathi Ammanna Raja.
3. Sri B. Ranga Reddy (Nizamabad).
4. „ P. Kodanda Rama Reddi.
5. „ P. Narasinga Rao.

## *Papers laid on the Table of the House*

### *Annual Report and the Accounts of the Andhra Pradesh State Financial Corporation for the year* 1957-58.

*Sri N. SANJIVA REDDY:* Mr. Speaker Sir, I beg to lay on the Table, under Section 38 (3) of the State Financial Corporation's Act, 1951, a copy of the Annual Report and the accounts of the Andhra Pradesh State Financial Corporation for the year 1957–58.

*Mr. SPEAKER:* Paper laid.

### *Andhra Pradesh Land Revenue (Surcharge) Rules, 1958.*

*Sri K. VENKATA RAO:* Mr. Speaker Sir, I beg to lay on the Table, under Section 7 (4) of the Andhra Pradesh Land Revenue (Surcharge) Act, 1957, a copy of the Andhra Pradesh Land Revenue (Surcharge) Rules, 1958, published in the Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette dated 27th March, 1958.

*Mr. SPEAKER:* Paper laid.

### *Amendments to the Andhra Land Revenue (Additional Wer Assessment) Rules, 1957.*

*Sri K. VENKATA RAO:* Mr. Speaker Sir, I beg to lay on the Table, under Section 6 (2) of the Andhra Land Revenue (Additional Wet Assessment) Act, 1956 copies of the amendments to the Andhra Land Revenue (Additional Wet Assessment) Rules 1957, published in the Rules Supplement to Part II of the Andhra Pradesh Gazette dated 13th February 1958.

*Mr. SPEAKER:* Paper laid.

### *Notification No. III Appended to G.O. (Ms.) No. 1702 L.A. dated* 21*st July*, 1958.

*Sri D. SANJIVAYYA:* Mr. Speaker Sir, I beg to lay on the Table, under sub-section (5) of Section 3-A-1 of the Madras District Boards Act, 1920 (Madras Act XIV of 1920) a copy of the Notification No. III appended to G.O. (Ms.) No. 1702 L.A. dated 21st July, 1958.

*Mr. SPEAKER*: Paper laid.

### *Amendment to the Andhra pradesh General Sales Tax Rules, 1957 under sub-section (4) of section 38 of the Andhra Pradesh General Sales Tax Act, 1957.*

*Sri K. BRAHMANANDA REDDY*: Mr. Speaker Sir, I beg to lay on the Table under sub-section (4) of Section 38 of the Andhra Pradesh General Sales Tax Act, 1957, a copy of the amendment to the Andhra Pradesh General Sales Tax Rules, 1957, published at page 69 of Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette dated 20th March 1958.

*Mr. SPEAKER*: Paper laid.

### *Amendment to the Andhra Pradesh General Sales Tax Rules, 1957, under sub-Section (4) of Section 39 of the Andhra Pradesh General Sales Tax Act, 1957*

*Sri K. BRAHMANANDA REDDY*: Mr. Speaker Sir, I beg to lay on the Table, under sub-section (4) of Section 39 of the Andhra Pradesh General Sales Tax Act, 1957, a copy of the Amendment to the Andhra Pradesh General Sales Tax Rules, 1957 published at page 60-61 of the Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette dated 27th February, 1958.

*Mr. SPEAKER*: Paper laid.

## *ADJOURNMENT MOTIONS*

### *Superseding the Tenali Municipality*

*Mr. SPEAKER*: I shall deal with the adjournment motions. Sri Vavilala Gopalakrishnayya has given a motion of adjournment regarding the undemocratic and high-handed action of the Government in superseding the Tenali Municipality.

అయితే ఈ విషయం హైకోర్టులో రిట్‌లో ఉన్నదని పత్రికలవలన తెలియుచున్నది. హైకోర్టు రిట్‌లో ఉన్నదానిని మనము యిక్కడ చర్చించడం న్యాయం కాదని తోస్తోంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): అధ్యక్షా! అది Executive Order అయి మునిసిపాలిటీకి ఎన్నికలు జరుపుకునే అధికారం ఉన్నది. ఎన్నికలకు ప్రకటించారు. నామినేషన్లు కూడా జరిగాయి. ఆ పరిస్థితులలో, ప్రభుత్వానికి అనుకూలంగా మనుష్యులు ఎలెక్షన్సులో రారేమోననే భయంతో....

*Mr SPEAKER :* The hon. Member should not go into the details It is prejudging మీరు ఇప్పుడు మాట్లాడవలసినది—ఆ విషయం హైకోర్టు రిట్‌లో ఉన్నప్పుడు మనము యిక్కడ ఏ మోస్తరుగా చర్చించవచ్చునో చెప్పాలి. ఒక్కొ రవ్వ కూడ ఆ మెరిట్సులోకి పోయారంటే prejudice అవుతుంది. మీకు కూడ నష్టం. మంత్రిగారు గట్టిగా ఏదైనా చెబితే హైకోర్టు జడ్జీలు ఆ మాట వింటారేమో.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : హైకోర్టులో ఉన్నప్పుడు ఆ విషయమై ఏ విధంగానూ మాట్లాడకూడదు.

*Mr SPEAKER :* I rule it out of order as the matter is sub-judice. Sub-judice కనుక విచారించేది లేదు.

### *Grave and miserable condition of the people in Srikakulam District—*

*Mr. SPEAKER :* Sri P. Narasimhapparao has given notice of an adjournment motion regarding the grave and miserable conditions of the people of Srikakulam district caused consequent on the failure of the rains which led to the draught and famine in the District.

శ్రీ కె. వెంకట్రావు : అధ్యక్షా ! వానలు కొన్నిచోట్ల కురవని మాట నిజమే. కాని వర్షాలు కురిసే కాలము యింకా అయిపోలేదు. ఆగస్టు, సెప్టెంబరు నెలలలో కూడ కురవవచ్చును. నవంబరు వరకు కురుస్తూంటాయి. నవంబరులో శ్రీకాకుళం జిల్లాలో తుఫాను రావడానికి కూడ వీలున్నది. దైవకృపవల్ల తుఫాను రాకుండా ఉండాలని నా కోరిక. తుఫాను వస్తే బ్రతకడమే కష్టము. అది రాకుండా ఉండాలని కోరుతున్నాను. ఏ కారణంవల్లనైనా పంటలు పోయినప్పుడుగాని Famine అని గుర్తించబడదు. పంటలు పోకుండా ఉండాలనే దైవాన్ని ప్రార్థిస్తున్నాను. ఒక్కొక్క జిల్లాలో పంట పోయిందంటే, 200, 300 కోట్ల పంట నష్టమవుతుందన్నమాట. ప్రభుత్వం ఎంత సహాయం చేసినా, మనకు ఉన్న ఆదాయం అంతా కలిపినా, దానిలో ఎన్నో వంతు ఉండదు. కాబట్టి కొంతకాలం చూచి వానలు కురవవని నిశ్చయం అయ్యేదాకా ఏ చర్య తీసుకొనుటకూ వేచివుండాలి. అయినా ప్రభుత్వం జాగ్రత్తగానే పరిస్థితులు తెలుసుకొంటున్నది. చీఫ్ మినిస్టరు గారి ఆదేశం ప్రకారం ప్రతి జిల్లా కలెక్టరునుంచి రిపోర్ట్సు తెప్పిస్తున్నాము. అక్కడక్కడా పశువుల మేత గురించి స్కేర్సిటీ ఉన్నది. దానిని గురించి ప్రభుత్వం చర్య తీసుకొంటున్నది. ఈ విషయమై short notice question కూడ వచ్చింది. అప్పుడు ఆ విషయాలన్నీ నా వద్దకు వచ్చినంతవరకు చెబుతాను.

*Mr. SPEAKER :* I disallow the adjournment motion.

*Famine in the dry region of Nellore District.*

*Mr. SPEAKER :* Sri B. Sriramamurti has given notice of an adjournment motion regarding the situation of famine in the dry region of Nellore District, more specially in Chiramana and A. S. Peta Firkas where the wells have completely dried up and thereby the crops totally failed and there were no drinking water facilities."

శ్రీ కె. వెంకట్రావు : గత సంవత్సరం నెల్లూరు జిల్లాలో తీవ్ర పరిస్థితి వచ్చింది. తగిన చర్య తీసుకున్నాను. అక్కడ మెట్టప్రాంతాలలో పనులకు రెండు లక్షలు ఖర్చు పెడుతున్నారు. నూతులలో నీరు పోతే యిది ఉపయోగించవచ్చును. ముందు ఏమి జరుగుతుందో దీని పర్యవసానము యిప్పుడు తెలియదు. ఈ ఏడు దుర్భర స్థితి వస్తుంది అంటే ప్రభుత్వం తీసుకొన్న చర్య గురించి యిప్పుడే మనవి చేశాను.

మిస్టర్ స్పీకర్ : దీనిని గురించి ముందు ముందు చూడవచ్చును. కాబట్టి ఈ adjournment motion ను disallow చేస్తున్నాను.

*Failure to publish and accept the recommendations of the Hanumantha Rao Committee.*

*Mr. SPEAKER :* There is another adjournment motion given notice of which runs as follows: It stands in the name of Sri P. Narasinga Rao.

Whereas the Government failed to publish and accept the recommendations of the Hanumantha Rao Committee about 30,000 workers working in various Govt. concerns and local bodies have given notice to go on strike from 25th and 27th of August 1958.

దీనిని గురించి మంత్రిగారు ఎప్పుడు చెప్పగలరు ?

శ్రీ డి. సంజీవయ్య : 18 వ తేదీన చెబుతాను.

శ్రీ మిస్టర్ స్పీకర్ : అప్పుడు discuss చేద్దాము.

*MOTION ON ADDRESS BY THE GOVERNOR.*

శ్రీ మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు గవర్నరుగారి అడ్రసుమీద చర్చ ప్రారంభం తుంది.

శ్రీ ఎస్. కాశిరెడ్డి (పొదిలి) : అధ్యక్షా! గవర్నరు గారు చేసినటువంటి ఉపన్యాసానికి అభినందనల తీర్మానాలను ప్రవేశపెడుతూ సభ్యులు కొన్ని విమర్శలు చేశారు. కాని గవర్నరుగారి ఉపన్యాసం మాస్తే మాటలు మాత్రం కడుపునిండ నల్లుగానే ఉన్నాయి. ఏవో పరిస్థితులన్నీ బాగా ఉన్నాయని, పోయిన సంవత్సరం బాగా పంట పండిందని, ఈ సంవత్సరం కూడా బాగానే పండాయని, భూ సంస్కరణలు తీసుకు రాబోతున్నారు. ప్రాజెక్టులు కూడా పెరిగి పోతున్నాయి. కాబట్టి దేశంలో పరిస్థితులన్నీ బాగానే ఉన్నాయనే విధంగా ఈ ఉపన్యాసం ఉంది. కాని వాస్తవిక విషయాలను, జరుగుతున్న అభివృద్ధిని, లోట్లను చెప్పి, ఆ లోట్లను పూడ్చుకోడానికి మార్గాలను చెబితే బాగుండేది. కాని వారు ఆవిధంగా చెప్పలేదు. పోయిన సంవత్సరం పంట బాగుందనే చెప్పారు. రాయలసీమలో నెల్లూరు జిల్లా మెట్ట ప్రాంతంలో ముఖ్యంగా దర్శి, పొదిలి, కనిగిరి, ఉదయగిరి, ఆత్మకూరు తాలూకాల్లోను, విశాఖజిల్లాలో కూడా వర్షాలు లేక పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయనే విషయం మనకు తెలుసు. ఈ విధంగా పంటలు పూర్తిగా దెబ్బతిన్నట్లు లెక్కలుంటే నికటి సంవత్సరం 2 08 లక్షల టన్నులు పండిందని లెక్కలు చూపెడుతున్నారు. ఇది వాస్తవం కాదు. ఉదాహరణకు దర్శి, పొదిలి తాలూకాలలో గత సంవత్సరం రెవిన్యూ మంత్రిగారు వచ్చినప్పుడు అక్కడ పంటలు దెబ్బతిన్న విషయం చూచారు. ఇంకొక నెల రోజులు వర్షాలు లేకపోతే చాలా కష్టమని మంత్రిగారు చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు సరిగా వర్షాలు లేక పైరులు పండ లేదు. ఈ విధంగా పరిస్థితులుంటే అధికారులు రూపాయకు పది అణాలు, పన్నెండు అణాలు పంటలు పండాయని తప్పుడు లెక్కలు వ్రాయడం జరిగింది. ఇక్కడ ఈ విధంగా తప్పుడు లెక్కలున్నవే తప్ప వాస్తవంగా ఇది జరిగిన విషయం కాదు. పంటలు దెబ్బతిన్నందువల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనీ ఇప్పుడు పశువులకు మేత లేని పరిస్థితులు ఉంటే ఇందులో దీనివిషయం ప్రకటించక పోవడం శోచనీయం. ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయి.

పచ్చి మిరపకాయలు శేరు రు. 0-10-0 అమ్ముతున్నారంటే ఆశ్చర్యంగా ఉంది. పెసలు బస్తా 72 రూపాయలున్నది. పప్పు, కూరలు చేసుకోకపోయినా ముఖ్యంగా పచ్చడి నూరుకునే మిరపకాయలకు కూడా ధరలు ఎక్కువ అయి పోయాయి. ఈ విషయం దానిలో చెప్పక పోవడం చాలా శోచనీయం. మంత్రి గారు ఇంతకుముందే కరువు విషయాలను గురించి, నెల్లూరు గురించి కూడా చెబుతూ మేము అన్ని చర్యలు తీసుకుంటూనే ఉన్నాం అన్నారు. రెండు లక్షల రూపాయలు కేటాయించామన్నారు. ఎడ్మినిస్ట్రేషనులో ఎంత ఇనెఫిషెన్సీ ఉన్నదో గాని మూడు, నాలుగు నెలలనుంచి అసెంబ్లీ సమావేశములలో చెబుతున్నా అది ఇంతవరకు ఆ మొత్తం ఆ ప్రాంతాలకు చేరలేదు. అది ఎక్కడెక్కడ ఆఫీసులలో ఏ కాగితాల్లో ఉన్నదోగాని ఇప్పటికి దమ్మిడీ కూడా ఖర్చుపెట్ట లేదు. ఖర్చు

పెడతాం ఖర్చు పెడతాం అనే పద్ధతిలో ఉంది. ఈ రెండు లక్షల రూపాయిలతో అక్కడ గొప్పగా జరిగేపని లేదు. అది కూడా జరగకుండా ఉన్నదంటే, వర్షాల మీద ఆశపెట్టుకున్నాం, దేవుణ్ని ప్రార్థిస్తున్నామంటే మంచిదే. కాని వర్షాలు లేవు. ఇప్పుడు వర్షాలు పడినప్పటికి కూడా రాబోయే సంవత్సరానికి ఉపయోగ ముంటుంది గాని ఇప్పుడు ఏమీ ఉండదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం సకాలంలో ఏ మాత్రం చర్యలు తీసుకోకపోయినా Postponement of collection of land revenue అని నెలకొక సారి వార్తలు వస్తూంటాయి. వీటన్నింటిని గమనించి చర్యలు తీసుకోవలసి ఉంది. ఈ విషయం ప్లానింగు కమిషనువారు కూడా చెప్పారు. భూ సంస్కరణలు తీసుకురావాలి. ఉన్నటువంటి నీటివనర్లను ఉపయోగించాలని చెప్పుతే భూ సంస్కరణలవల్ల పేద ప్రజానీకానికి ఆ భూమి రాదు. భూస్వాముల భూమి సెంటు కూడా వారికే పోకనేది వారికి తెలిసిన విషయమే. ప్రభుత్వ పక్ష మిత్రులుకూడా నిన్న మాట్లాడుతూ ఇది భూసంస్కరణల చట్టం కాదని భూస్వాములకు రక్షణ చట్టమని చెప్పారు. ఇక నీటి వనర్ల విషయం తీసుకుంటే మన రాష్ట్రానికి ప్రధానమయిన ప్రాజక్టులలో జాతీయ ప్రాజక్టుగా ఉన్న నందికొండ ప్రాజక్టు విషయంలో గత అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారు ఆందోళన కరమయిన ప్రకటన చేశారు. మనం అందరంకూడా ప్రాజెక్టు మొత్తాన్ని ఒకేసారి కేంద్ర ప్రభుత్వం అంగీకరించాలని, ఆచరణ చేసేటప్పుడు దశల వారిగా చేసినప్పటికి కూడా మొత్తం ప్రాజక్టులు అంటే నందికొండ ప్రాజక్టు కుడి కాలవలో పెన్నావరకు, ఎడమ కాలవలో మొత్తం 1500 క్యూసెక్కుల శక్తి కలదిగానూ కుడికాలవలో మొత్తం 24,000 క్యూసెక్కుల శక్తికలదిగాను చేయాలని అందరమూ కోరుతున్నాము. ప్రభుత్వం కుడి కాలవ 21,000 క్యూసెక్కులుండాలని రికమెండు చేస్తున్నారు. అనేకసార్లు అసెంబ్లీలో తీసుకు వచ్చినప్పుడు ప్రభుత్వం కూడా బలపరచినది. కాని మేము ముందునుంచి కూడా చెబుతూనే ఉన్నాము. మనం ఎంత ఆందోళన చేసినప్పటికి కూడా కేంద్ర ప్రభుత్వంలో ఏదో ఒక లోటు ఉంటూనే ఉన్నది. దశల వారీగా చేయాలని మేము చెబుతూనే ఉన్నాము. ఇందులో ఏదో కుంభకోణముంది. దీనికి కేంద్ర ప్రభుత్వం ఒప్పుకునేట్లు లేదు. దీనిమీద తీవ్రంగా ఆందోళన చేయాలని మేము చెబితే అక్కడ మంత్రి వర్గం "ఏమయ్యా! మీరంతా ప్రతిపక్షంవారు, తడవ తడవకు ఎక్కువగా అడుగుతున్నారు" అంటారు. మేము ఏది అనుమానిస్తూ వచ్చామో అది యీనాడు బయటపడింది. ప్రభుత్వం యీరోజు అంగీకరిస్తున్నప్పటికి కూడా దానిని మల్టిపర్పస్ ప్రాజక్టుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించకుండా హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము లేకుండా ఇంతవరకు ప్రథమ దశ అని చెబుతూంటే యీ ప్రాజక్టు ఎంతకాలంలో ఉపయోగములోనికి వస్తుందో తెలుస్తుంది. దాదాపు 20 లక్షల ఎకరాలు సాగులోకి రాకుండా ఉండే పరిస్థితులుంటే అక్కడ కేవలం కాలవలు కొన్ని మైళ్లవరకే పెట్టి హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజక్టు కాకపోతే కేవలం మొండెంగానే తయారయిన

ప్రాజెక్టుగా ఉంటుంది తప్ప కరువు కాటకాలతో బాధపడే మెట్ట ప్రాంతంలోని అశేష ప్రజానీకానికి ఉపయోగపడే పరిస్థితులు లేకుండా పోతున్నాయి. అందువల్ల ప్రభుత్వ పక్షాలుగాని, ఇతర పార్టీలవారుగాని కేంద్ర ప్రభుత్వంమీద తీవ్రమయిన ఒత్తిడి తేవలసి ఉంది. నాగార్జున సాగరు ప్రాజక్టు పని బాగానే జరుగుతోంది. జబ్బుంటే ఇంకా బాగా జరుగుతుందనే ఉద్దేశంతోటే గాని మనకు ఆందోళన కలిగించే సమస్యలను గురించి నేను యీ ఉపన్యాసం చేయుతేగ.

అలాగే తుంగభద్ర ఎగువ కాలువ, కావలి-కనుపూరు కాలువ, సోమశిల ప్రాజెక్టు విషయములో కూడ కుంభకోణం జరిగింది. అందువల్ల తీవ్రమైన అసంతృప్తి ఏర్పడింది. ఈ విషయము మనమందరము, ప్రభుత్వము కూడా కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసి, వీటిని గురించిన ఆర్థిక సమస్యను పరిష్కరించడానికి మార్గము గవర్నరు ఉపన్యాసములో పొందుపరచలేదు. ఏదో జరుగుతున్నది, Investigation జరుగుతున్నది, పూర్తి కాబోతున్నది, ఆ పని జరుగుతున్నది, ఈ పని జరుగుతున్నదని చెబుతూ కాలయాపన చేయుడము తప్ప ఇవి సరియైన పద్ధతిలో జరపడములేదని చెబుతున్నాను. ఈ విధముగ చేయుటవల్ల వీటిని గురించిన కార్యక్రమములు దెబ్బతింటున్నవి. ఆనాటికానాటికి ధరలు పెరిగి పోతున్నవి. ఇక ప్రభుత్వోద్యోగస్థులు చూస్తే, వారికి యిచ్చే జీతాలు చాలనందున బాధపడుతున్నారు. ఏదో వారందరి కళ్ళు నీళ్ళు తుడవడానికి ఉద్యోగస్థులకు కొద్దిమందికి ఆరు రూపాయలు హెచ్చింపు చేశారు. కాని ఆ సహాయము జిల్లాలలో వారికి అందరికీ జరగలేదు. ఇందులో చిన్నచిన్న జీతాలు తెచ్చుకునే వారు విపరీతముగ బాధపడుతున్నారు. ఈ విషయము ప్రభుత్వం గమనించినట్లు లేదు. జిల్లాలలో పనిచేసే వారికి గూడ జీతాలు పెంపుజేసే విషయము గవర్నరు ఉపన్యాసములో పొందుపరచలేదు. కొద్దో గొప్పో చేశామని ప్రభుత్వం సంతోషించుచున్నదే కాని, ఉద్యోగస్థులలో ఏర్పడిన అసంతృప్తిని తీర్చుటానికి ప్రభుత్వం ప్రయత్నించడములేదు. ఈ ఉపన్యాసములో గూడ చెప్పలేదు.

ఇక పోతే ప్రభుత్వము యొక్క పరిపాలనా విధానములో జరుగుతున్నటువంటి బంధుప్రీతి, పక్షపాతబుద్ధి, కులతత్వములు గురించి కొద్దిగా మనవిచేస్తున్నాను. ఇవి తీవ్రముగ పెరిగిపోయి, అలవికానటువంటి పరిస్థితిలోనికి వచ్చినవి. ఒక ఉదాహరణ చెబుతున్నాను. నెల్లూరు జిల్లా దర్శి తాలూకాలో తాళ్ళూరు, కురిచేడు బ్లాకులలో ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులందరు కాంగ్రెసువారు, కాంగ్రెసును బలపరచేవారు తప్ప, కమ్యూనిస్టు పార్టీవారిని చేర్చలేదు. ఏదో నేను అక్కడ **M. L. A.** నుగా ఉంటున్నాను గనుక, నన్ను మాత్రము అందులో మెంబరుగా ఉంచడము తటస్థించింది. ఇక్కడ కొద్దో, గొప్పో బలమైన పార్టీగా ఉన్న కమ్యూనిస్టు పార్టీవారిని చేర్చకుండ అందరినీ పక్షపాతబుద్ధితో కాంగ్రెసును బలపరిచే మెంబర్లనుగా వేయుడము జరిగింది. ఇది చాలా అక్రమమైన విషయము.

పోనీ కాంగ్రెసు మెంబర్లు, కాంగ్రెసును బలపరిచేవారిని వేశారంటే అందులో కూడ సక్రమముగ శ్రద్ధతో పని చేసేవారిని వేయకుండ, గ్రామాలలో పేదవారిని బాధించేవారిని, వారిమీద పెత్తనం సాగించేవారిని వేశారు. ఈ విషయములో ప్రభుత్వం చాలామటుకు బంధుప్రీతితోను, పక్షపాతబుద్ధితోను, కులతత్వములతోను వ్యవహరించిందని చెప్పవలసివస్తున్నది. ఈలాంటివారిని అందులో వేస్తే, ఇక పంచవర్ష ప్రణాళిక సక్రమముగను, జయప్రదముగను అమలు జరగాలంటే, ఏ విధముగ జరుగుతుందో గుర్తించాలి. ఏదో ఉపన్యాసాలు మాత్రము చేయడము కనబడుతున్నది. ప్రజలతో కూడి పని సాగించవలసిన కార్యక్రమములు ఉంటున్నప్పుడు, ప్రజలు యిలాంటి విధానమును హర్షించజాలకున్నప్పుడు, యీ బ్లాకులలోని కార్యక్రమములు ఏ విధముగ నెరవేరగలవు అని ప్రభుత్వం ఊహిస్తున్నదో తెలియడములేదు. ప్రజలు సహకరించే spirit ను పెంపొందించే విధానాలను ప్రభుత్వం అవలంబించడములేదు. అంతయు పక్షపాతబుద్ధితో జరుగుతున్నదని చెప్పకతప్పదు.

ఇక పోతే కో-ఆపరేటివ్ సొసైటీల విషయము తీసుకుంటే, అందరను కలసి అందులో సహకరించి పని చేయాలని, అలాంటి spirit ను పెంపొందింపజేయాలని అనుకుంటున్నాము. ఇది ఊరకనే చెప్పుకోవడము తప్ప, వాస్తవముగ అలాంటి spirit ఎక్కడ కూడ ప్రజలలో కన్పించదు. దర్శి తాలూకాలో మూడు large scale co-operative societies ఏర్పడినప్పుడు, అందులో కాంగ్రెసు మెంబర్లు, కాంగ్రెసును బలపరచేవారు ఉన్నటువంటి సొసైటీలు ముందుగా register కావడము, కమ్యూనిస్టు పార్టీవారు ఉంటున్న సొసైటీలు రిజిస్టరు కాకపోవడం జరిగింది. కమ్యూనిస్టు పార్టీవారు యితరులను కూడ కలుపుకొని పనిచేస్తూ ఉంటే అలాంటి సొసైటీ రిజిస్టరు కాకుండా చేయటానికి చూస్తున్నారు. ఒక్క సొసైటీ విషయమే చెబుతున్నాను. అందులో కమ్యూనిస్టు పార్టీవారు, యితరులు ఉన్నారు. ఆ సొసైటీని రిజిస్టరు చేయవచ్చునని Inspector, Deputy Registrar ఇద్దరు కూడ recommend చేశారు. అది Registrar వద్దకు పోయినప్పుడు ఆ సొసైటీలో సిఫార్సు చేయబడిన డైరెక్టర్ల పేర్లను అన్నీ కూడ తలక్రిందులుగా మార్చివేసి, కో-ఆపరేటివ్ సొసైటీలలో ఇదివరకు వేలకొలది డబ్బు కాజేసిన రాబందులలాంటివారిని అందులో చేర్చియున్నారు. పోనీ సక్రమంగా పనిచేసేవారినైనా అందులో President గా వేశారా అంటే, అది కూడ లేకుండా చేస్తున్నారు. ఇంకొక సొసైటీ విషయములో కూడ ఇదే మాదిరిగ జరిగింది. ఈ విధముగా యీ సొసైటీలలో కాంగ్రెసువారిని, వారి అనుయాయులను వేసి, సొసైటీలమీద monopoly ఉండేటట్లు చూస్తే, పంచవర్ష ప్రణాళిక జయప్రదము చేయాలి అని కేంద్ర ప్రభుత్వమువారు చెబుతూ ఉన్నప్పుడు, నెహ్రూగారు కూడ చెప్పినప్పుడు, యీ సొసైటీలన్నీ ప్రజలకు అందుబాటులో లేనటువంటి పరిస్థితి తెచ్చిపెట్టితే, ఈ ప్రణాళిక ఏ విధముగ జయప్రదముగ కాగల్గదు ?

ఇక పోతే P W. D విషయము తీసుకోండి. మన రాష్ట్రములో యువకులైనవారు ఇంజనీర్లుగా ఉత్తీర్ణులై పని చేయడానికి వస్తూఉంటే, వారికి ఇందులో పని చేయడానికి వీలులేకుండా ఉండే పద్ధతి కనబడుతున్నది. ఇంజనీర్లుగా వస్తే, రెండు వందలో, రెండువందల యాభైయో జీతము వస్తుంది. న్యాయ మార్గములో పని చేయాలని అనుకుని వస్తూఉంటే, అలాంటి వారికి చోటు ఇవ్వడము లేదు. Corruption కు అవకాశము ఉండదని వారికి చోటు ఇవ్వడము లేదు. చేసే లెక్కలు అన్ని రకము లెక్కలు మామూలుగా అంతా గూడుపుఠాణీ లెక్కలు తయారు చేస్తున్నారు. ఇవి అన్నీ check చేయడానికి అవకాశము దొరకని మాదిరి లెక్కలు తయారు చేస్తున్నారు. ఎక్కడ చూచినా corruption తప్ప మరేమి కన్పించదు. ఈ డిపార్టుమెంటులో ప్రతివాడు లంచము తీసుకోనిదే పని చేయడము లేదు. లంచము తీసుకోనిదే, అందులో పనికిరాడన్న స్వభావము కనబడుతున్నది. అందులో పని చేసే ప్రతి ఉద్యోగి కూడ లంచము తీసుకోకపోవడం అసాధ్యమైన విషయముగ కన్పిస్తున్నది. ఎందుకంటే, వారిపై ఉద్యోగస్థులు వస్తే, వారిని మేపడానికి డబ్బు కావాలి గనుక, ప్రతివాడు లంచము తీసుకోటానికి పాల్పడుతున్నాడు. అందువల్ల లంచము తీసుకోనిదే బ్రతకడము కష్టము, జీవితము గడపడము కష్టము అన్న పరిస్థితులు వచ్చినవి. ఈ రోజున యువకులైనవారు ఇంజనీర్లుగా వచ్చి పని చేయాలని వస్తే, వారిని రానివ్వడంలేదు. P. W. D. administration అంతా ఒక rotten administration క్రింద తయారైంది. ఈ పరిస్థితులన్నీ చూస్తే, అసలు అందులో లంచము తీసుకోనటువంటి వారు ఒక్కరైనా లేరు అన్నట్లుగా ఉన్నది. అందులో లంచము తీసుకోనివాడు ఎందుకూ గూడ పనికిరాడు అని లెక్క కట్టుతారు. ఈలాంటి పరిస్థితి P. W. D. లో పెచ్చుపెరిగిపోయింది.

*Mr SPEAKER :* I call you to order. Public Works Department లో ప్రతివారు లంచము తీసుకునేవారు అని చెప్పడము మంచిది కాదు.

శ్రీ యస్. కాశిరెడ్డి : అందరు తీసుకుంటున్నారని చెప్పడము లేదు. I accept it.

మిస్టర్ స్పీకర్ : లంచము తీసుకోనటువంటివారు లేరు అని అంటున్నారు. It is not parliamentary. I cannot accept it. P. W. D. లోని ఉద్యోగస్థులలో major portion లంచములు తీసుకుంటున్నారని చెప్పండి.

శ్రీ యస్. సంజీవరెడ్డి : శ్రీ కాశిరెడ్డిగారు చెప్పినందుకు చాలా సంతోషమే. కాని లంచము విషయము కాకుండా ఇంకా ఇతర విషయములు చెబుతున్నారు. ఏదో 'బంధుప్రీతి, కులతత్వం, పక్షపాతం' అని అన్నారు. అయితే,

Planning Committees లో మెంబర్లుగా ఉన్నవారు అందరు ప్లానింగు మంత్రి రాజుగారికి బంధువులనా? కాకపోతే ఆ బంధుప్రీతి, కులతత్వం అనేది రాజుగారి నుండా, కేక కలెక్టరు, తహశీల్దారు నుండా? వారు అందరు ఎవరి బంధువులు? అందులో వారి బంధువులను ఎంతమందని వేశారు? కాబట్టి యీ విధముగ కాశిరెడ్డిగారు ఇక్కడ సభలో ఒక్క ఉదాహరణ అయినా చెప్పకుండా ఇలాంటి erriatic statement చేయడం మంచిది కాదు. వారిలాంటివారు యింతటి I resqonsible statements ఇక్కడ అసెంబ్లీలో చేస్తూంటే నేను ఏమి వ్రాసుకోవలెనో అర్థము కాలేదు. వారు చెప్పింది నేను ఒక్కటి కూడ వ్రాసుకోలేదు, నన్ను ఏమి వ్రాసుకోమంటారో తెలియలేదు. వారు చెప్పినదానికి నేను ఏమని సమాధానము చెప్పాలి?

శ్రీ యస్. కాశిరెడ్డి: Corruption అన్ని శాఖలలోను జరుగుతున్నదని కాదు. కాని, జరుగుతున్నవాటికి examples యివ్వమని కోరితే, నేను చెప్పగలను. బంధుప్రీతి, కులతత్వం అన్ని వివరాలతోసహా యివ్వగలను. ప్రస్తుతము నాకు యిక్కడ టైము చాలదు గనుక యివ్వలేను. టైము ఇచ్చి అవకాశము ఇస్తే, examples తో సహా చెప్పడానికి తయారుగా ఉన్నాను. నేను ఇచ్చింది irresponsible statement కాదు. Responsible statement ఇస్తున్నాను. కావాలంటే, టైము ఇవ్వండి. Examples తో సహా చెబుతాను.

* *SRI J. T. FERNANDEZ : (Nominated Anglo-Indian).*

Mr. Speaker, Sir. It gives me great pleasure to support the Motion of Thanks to the Governor's Address. Ofcourse, if I had time at my disposal I woud have liked to enumerate the many aspects which deserve to be commended in the Government activities. But, as the time is restricted and my responsibility here is to put forward the fears and anxieties of my community and to see that the interests of my community are safeguarded, I wish to restrict myself only to speak on those points.

Before doing so, I must place on record that — whatever may have been said to the contrary by the speakers of the Opposition—there is a genuine good intention on the part of the Government to bring about reforms and to implement welfare activities. This is commendable.

The food situation has been kept well in hand even though today we have heard complaints about threatening scarcity in different places. However much I might commend the food policy of the Government, I would also like to criticise the

Government for not having made any serious effort to restrict the spiral rise in prices. Government Departments may produce indices to show that prices have not gone up considerably. But every house-wife knows — whether she is a Minister's house-wife or a commoner's house-wife — that prices of food stuffs and essential commodities have gone up. This is due of late, I believe, to the hoarding, profiteering and black-marketing. I wonder if the Government have not at their command suitable means to restrict these nefarious practices. If not, as a major policy they should utilise all their influences to bring down these practices. These unsocial tendencies are ruining the Country.

I would also like to commend the Law and Order situation, although there have been reports of small raids and assaults in the districts. By and large, the Government and the police have shown moderation and restraint in handling such situations. They have been conciliatory and have been able to curb down lawlessness.

Coming back to the subject of my own community, it is stated in the Governor's Address: "In pursuance of our policy to take over the management of aided elementary schools in the State, the aided schools in the Visakhapatnam district are being taken over and this scheme will be extended to Anantapur district also before the close of this year. As a step towards the development of elementary education in the State the elementary schools are gradually being converted into Basic Schools.

As a first step towards implementation of the policy of nationalisation of text books........"

It is here that my community feels — when I say the Anglo-Indian Community I mean also the Christian community as an Anglo-Indian is a Christian whether he is a Protestant or not and what I plead for Anglo-Indian schools and Anglo-Indian children applies to Christian Mission Schools also. As the Members of this House are aware, the Constitution guarantees, not only to Anglo-Indians, but to all minorities, that they shall have the freedom of choice in running the schools The fundamental rights are defined in Articles 29 and 30 of the Constitution which say:

"29. (1) Any section of the citizens residing in the territory of India or any part thereof having a distinct language, script or culture of its own shall have the right to conserve the same.

(2) No citizen shall be denied admission into any ing aid out of State funds on grounds only of religion, educational institution maintained by the State or receiv- race, caste, language or any of them.

30. (1) All minorities, whether based on religion or language, shall have the right to establish and administer educational institutions of their choice.

(2) The State shall not, in granting aid to educational institutions, discriminate against any educational institution on the ground that it is under the management of a minority, whether based on religion or language."

The order issued for taking over the elementary schools at Visakhapatnam is a blanket order which applies to all schools. I had an assurance from the hon. Minister for Education — for which I am thankful, that this will not apply to Anglo-Indian schools or to Christian Mission Schools; he was very explicit that it will not apply to any minority schools which are efficiently run. We are grateful indeed for this. But, at the same time it does not prevent the Act being interpreted wrongly at any future date I would therefore request the hon. Minister and the Government to see their way to amend the Andhra Educational Institutions Acquisitioning Act of 1956 in accordance with the decisions of Justice Chagla in the Bombay High Court and the recent decisions of the Supreme Court on the Kerala Education Bill. As long as this Act is not amended, the fear will always remain that our rights will be infringed upon. Further, the introduction of basic education spells to me a regimentation of education; the production of nationalised text-books might lead to indoctrination and brain-washing. We, Christians and Anglo-Indians, cherish two rights: the right of our language and the right of our religion. We wish to be able to learn and speak our language without being interfered with and we wish, at all costs, to preserve our religion. It is possible that at some future date, with the introduction of Hindi or Telugu as medium of education, our children may be deprived of the facilities for which they are entitled. It is possible also that they may be restrained from having religious education to which they are entitled.

This religious education is carried on without interference to any other pupils and I therefore hope that there will be no interference in this regard.

Sir, having said so much in the matter of education, I would say a few words about grants. Article 337 of the Constitution guarantees grants to the Anglo-Indian community. My information goes that in Andhra there are very few Anglo-Indian schools and in Telangana, it is stated, there are none. I do not know, Sir, how this has occurred. I know institutions which are purely Anglo-Indian institutions till 10 or 12 years ago: I speak of All Saints High School, Rosary Convent, Grammar School and others which were founded originally for the education of Anglo-Indian children; they were till recently designated as European schools. As a matter of expediency the managements have abandoned those designations because they can get better grants and today they are known as English-Medium schools. But, the Anglo-Indian child is thereby deprived of the aid which he would have got if the school had been retained as Anglo-Indian school. I would therefore appeal to the Government to be considerate and to look into this matter with a broad outlook. It is true that in 1948 in Telangana by some chance there were no Anglo-Indian schools. There are always Anglo-Indian children and I will be very grateful if the Government will be able to consider my request which I have made separately on the subject.

There is another point in the Governor's Address to which I would like to refer. It is about the religious and charitable endowments. It is said: "There are several religious institutions in the State having surplus funds and the provisions of the Hindu Religious and Charitable Endowments (Administration) Act, 1951, permit the establishment and maintenance of poor homes for destitutes who are physically disabled and helpless. In order to help the poor and destitute, our Government are actively considering the starting of homes for the disabled in important centres from out of the surplus funds of the local religious institutions." Sir, on the face of it there seems to be no cause for anxiety. But I fear that there might be some kind of invasion into the church funds of Catholic and Protestant Churches. In this connection, speaking as a Catholic I would mention that over 500 million catholics all over the world recognize the Canon law. This law looks after the funds and it provides funds to institutions which render

help for various causes. The Christian institutions for the disabled, aged, lepers, orphans, and so forth, are well known. But what I fear is that under this Act at some unknown date there may be an appropriation of the funds for the purpose of using them for some other activities. I beg, Sir, that the Government would respect the decisions of courts — I refer to the recent decision of Jubbalpore of Madhya Pradesh, which recognized the Canon law and allowed our Church funds to be used as they deem proper.

Lastly, Sir, I thank the Government for the reference that has been made to the order that Christian Harijans will be given the same educational concessions as other Harijans. This is a move in the right direction and it should be carried through to its logical conclusion. When educational aid can be given, why not aid us in the form of land, house-sites as for Harijans, reservation of appointments and similar facilities as are allowed to other Harijans? I would be thankful if the Government would give some consideration to these aspects. In this context I may point out that during the last official year several thousands of applications were made for scholarships by Christian Harijans and unfortunately they were held up in the Secretariat and these children were left adrift. I hope that at least this year the Government will take steps to see that it is not repeated. In conclusion, Sir, I thank the Government again for whatever they have assured they would do, but at the same time I would request that such assurances may be implemented also. Thank you, Sir.

శ్రీమతి కె. కనకరత్నమ్మ: (నరసంపేట్) అధ్యక్షా! మన ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ గారు ప్రభుత్వం యొక్క Policy ని తమ ఉపన్యాసం ద్వారా మనముందు వెలిబుచ్చి, విమర్శకు చక్కటి అవకాశం ఇచ్చినందుకు వారికి నా హృదయపూర్వకమైన ధన్యవాదాల నర్పిస్తున్నాను. వారి ఉపన్యాసంలో భూ సంస్కరణలను ఈ శాసనసభ ద్వారా త్వరలోనే ప్రవేశపెడతామని చెప్పారు.

మిస్టర్ స్పీకర్: 12, 13, 14 తేదీలతో గవర్నరుగారి address మీద చర్చ పూర్తిఅవుతుంది. 14న ఉస్మానియా యూనివర్శిటీ బిల్లు, ఇంకా వెంకటరావుగారు తెచ్చే బిల్లులు వస్తాయి. 15, 16, 17 ఈ 3రోజులు సెలవులు. 16 కూడా సెలవు క్రిందనే నిర్ణయించుకొన్నాను. 18, 19, 20 తేదీలలో భూ సంస్కరణలమీద చర్చ సాగుతుంది. ఆ మూడు రోజులు

భూసంస్కరణలను గురించి సావకాశంగా మాట్లాడడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఇప్పుడు ఆ విషయం వదలిపెట్టి, ఇతర విషయాలను మాత్రము మాట్లాడమని నేను సభ్యులందరిని కోరుచున్నాను. ఈ సమావేశం 23 తరువాత అసలుఉండదు. పని అయిపోతే బహుశ 22 తోనే ముగిస్తాను. ఆఖరు రోజు అధికార తీర్మానాలకు పెట్టుకుందాము. అది 22 గాని 23 గాని అవుతుంది. అది తరువాత ఆలోచించి నిర్ణయిద్దాము. కాబట్టి భూ సంస్కరణలను గురించి ఇప్పుడు మాట్లాడవద్దనీ, తక్కిన విషయాలను మాట్లాడమని సభ్యులనందరిని కోరుతున్నాను.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి: అధ్యక్షా! (వికారాబాద్-జనరల్) భూసంస్కరణల బిల్లు 18వ తేదీనాడు ప్రవేశ పెడతారని మీరు సెలవిచ్చారు. తెలంగాణా దానిని అయితే రీజనల్ కమిటీకి పంపవలసిన అవసరం వున్నగా, లేదా?

మిస్టర్ స్పీకర్: అది ఇప్పుడు నేనేమీ చెప్పలేదు. ఆరోజున మీరు ఈ point ను raise చేస్తే అవసరమైతే పంపుతాము. తరువాత ఆలోచిద్దాము.

శ్రీమతి కె. కనకరత్నమ్మ: నేను భూ సంస్కరణలను గురించి విమర్శించడంలేను. త్వరలోనే తెస్తున్నందుకు ప్రభుత్వానికి అభినందనములు తెలుపుతున్నాను.

పంచాయతీ సమితులను ఏర్పాటుచేసి వాటిద్వారా గ్రామరాజ్యమును స్థాపించబోతున్నారు. ఇది చాలా సంతోషకరమైన విషయం. ఇదివరకు 'రామరాజ్యం', గ్రామ రాజ్యం, అని గాంధీగారు కనిన కలలను ఈ పంచాయతీ సమితుల ద్వారా సాధించడమనేది చాలా గొప్ప విషయం. అందులో అందరికి అవకాశం ఇస్తున్నారు. చదువుకోలేదనే కారణంతో ఎవ్వరినీ తీసేయకుండా, పల్లె ప్రజలు కూడా తమ గ్రామాలలో కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేసుకోడానికి యీ పంచాయతీ సమితుల ద్వారా అవకాశం కల్పిస్తున్నందుకు యీ ప్రభుత్వాన్ని గొప్పగా పొగడవలసిన అవసరం ఉన్నది.

పంచవర్ష ప్రణాళిక క్రింద ఈ సంవత్సరం ఎక్కువ డబ్బునే కేటాయించారు. కాని Blocks లో అవుతున్న ఖర్చునూ, జరుగుతున్న పనిని చూస్తే ఖర్చు ఎక్కువ అవుతున్నది, పనులు తక్కువ అవుతున్నాయని చెప్పవలసి వస్తోంది. ఖర్చు చేసే డబ్బుకు తగిన పని కనిపించినట్లయితే, విమర్శించడానికి ఎవ్వరికి అవకాశం ఉండదు. కాబట్టి డబ్బును సక్రమంగా ఖర్చుచేసి, పనులు చురుకుగా జరిపించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

ఆరోగ్య విషయం సంతృప్తికరంగానే ఉన్నట్లు గవర్నరుగారి ఉపన్యాసములో తెలిపారు. అయితే, ఆస్పత్రులను ఏర్పాటు చేసినప్పటికీ వాటిలో మందులు శూన్యం అయ్యే పరిస్థితులుంటున్నాయి. Maternity Hospitals ను తెరుస్తున్నారు. కాని తగిన సిబ్బంది లేదు. మందులు తక్కువగా ఉంటున్నాయి. ప్రభుత్వం సరిగా మందులు సప్లయి చేయడంలేదో, లేక ఆ మందులను సక్రమంగా వారు ఖర్చు చేయలేకపోతున్నారో కాని రోగులకు సరిగా మందులు దొరకుట లేదు. లేదనకుండా ఏవో మందులు, నీళ్లు కలిపి యిచ్చి రోగులను పంపించడమే కాని, ఆ రోగాలు నయం అయ్యేందుకు సరైన మందులు యివ్వడంలేదని చెప్పక తప్పదు.

శాంతిభద్రతలు సంతృప్తికరంగానే ఉన్నట్లుగా గవర్నరుగారి ఉపన్యాసంలో తెలిపినారు. పట్టణవాసంలో కంటే పల్లెప్రాంతాలలో శాంతిభద్రతలను ఎక్కువగా చూడవలసిన అవసరం ఉన్నది. జిల్లా, తాలూకాలలో పల్లె ప్రజలపై పోలీసుల అక్రమ చర్యలు, ఘోరాలు, దౌర్జన్యాలు ఎట్లా ఉన్నాయో మీ దృష్టికి తెస్తున్నాను. ఈ విషయం ప్రతి శాసనసభా సమావేశంలోనూ చెబుతూనే ఉన్నాను. ఇప్పుడు కూడా సక్రమంగా జరగడంలేదని గట్టిగా చెప్పవలసి వస్తుంది. . ఈమధ్య పరకాలలో ఒక సంఘటన జరిగింది. అది రజాకారుల Time లో Police Action కంటే దారుణమైనది. ఒక ఇంటిలోని భార్య భర్తల తగాదాలో పోలీసులు జోక్యం కలిగించుకున్నారు. ఇది ఎంతవరకూ సక్రమమైనదో ప్రభుత్వం వారు ఆలోచించాలని కోరుతున్నాను. దానిని గురించి I. G P. కి report పంపించాను. కాని enquiry కూడా జరుగలేదు. అతనిని 3 రోజులు కస్టడీలో పెట్టి నానా హింసలూ పెట్టినారు. మేము వెళ్ళిచూస్తే వారు చాలా భయభ్రాంతులై కనిపించారు. వారు వెళ్లి D. S. P. కి చెప్పుకోడానికి కూడా అవకాశం కలిగించలేదు. ఇది చాలా శోచనీయమైన విషయము అని చెప్పడానికి నేను వెనుకంజ వేయడంలేదు. Home Departement లో చాలా మార్పులు తీసుకురావాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాకముందు Home Minister గారి కున్నన్ని అధికారాలు ఇప్పుడు లేవు. ఇప్పుడు ఎక్కువ అధికారాలు I. G. P. చేతుల్లోనే ఉన్నాయి. మంత్రిగారికి కూడా powers ఉంటే సమయం వచ్చినప్పుడు ఉపయోగించి తొందరగా పనులు జరగడానికి అవకాశం ఉంటుంది.

పల్లెటూళ్ళలోని రైతులలో భూములు దున్నుకొనే సమయంలోనూ, గట్ల విషయంలోనూ తగాదాలు వస్తూంటాయి. ఇటువంటి చిన్న చిన్న విషయాలలో పోలీసు సహాయం ఎక్కువగా కావలసి ఉంటుంది, కాని, ఒక పార్టీకి వారు సహాయపడుతూ, వేరొకవారి పార్టీకి సహాయపడక పోవడం అనేది చాలా శోచనీయమైన విషయం. ఈ విషయాన్ని I. G. P., D. S. P. ల దృష్టికి చాలా

సొల్లు తీసుకు వస్తున్నాము. కాని ఏమీ పని జరుగట లేదు. మన గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ గారు ప్రభుత్వ పాలసీ ప్రవేశ పెట్టినందుకు అభినందిస్తూ, వారి Policy ని బలపరుస్తూ నేను విరమిస్తున్నాను.

**శ్రీ జి. నరసింహమూర్తి:** (అమలాపురం - జనరల్) : అధ్యక్షా! శ్రీ గవర్నరుగారు ప్రసంగను చేసినందుకు వారిని అభినందిస్తూ, శ్రీ సభ్యులు ప్రతిపాదించిన తీర్మానముపై మాట్లాడుతూ, 1, 2 ముఖ్య విషయాలను ద్వారా ప్రభుత్వానికి తెల్పియజేస్తున్నాను. రాష్ట్రంయొక్క అభివృద్ధి, అభ్యుదయం అనేది అధికాహారోత్పత్తి పైననే ముఖ్యంగా ఆధారపడి ఉన్నది. భారత ప్రధాని నెహ్రూ లగాయతు, రాష్ట్ర నాయకుల లగాయతు దేశభక్తి గలిగిన సామాన్య వ్యక్తివరకూ కూడా గుర్తించి ప్రబోధిస్తున్నారు. ఈ విషయం మనం సర్వే సర్వత్రా వింటున్నాము. అయితే అధికాహారోత్పత్తికి ఏవ్ర ప్రచారం సాగు తున్నది. దానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఆ కృషిలో అవలంబించే విధానాలు సరైనవా, కాదా, ఏమైనా లోపాలున్నాయా అని ఆలోచించి, ఉన్నట్లయితే సరిచేసుకోవాలి. ఇదివరకు చేసిన కృషిని ఇప్పుడు చేస్తున్న కృషితో పాటు సింహావలోకనం చేసుకున్నప్పుడే అధికాహారోత్పత్తి సిద్ధిస్తుంది. అంతేగాని కేవలం ప్రచారాలు చేసినంతమాత్రాన ఈ ఆశయం సిద్ధించదు. ఉపన్యాసాల వల్ల అధికాహారోత్పత్తి లభ్యం కాదనే విషయం సర్వజన విదితమే.

ముఖ్యంగా యీ విషయములో నాకున్న అనుభవం అయితేనేమి, రైతులు వారివారి అనుభవాలనుబట్టి వారుచెప్పే విషయాలను బట్టిగాని, నాకు తెలిసిన కొన్ని విషయాలు నేను చెప్పదలచాను. ఆహారోత్పత్తి విషయంలో మనకు ముఖ్యమైన ఆహారం ధాన్యం. భారతదేశంలోని రాష్ట్రాలన్నింటిలోకి మన రాష్ట్రమే ధాన్యాన్ని అధికంగా పండిస్తుందన్న విషయం మనందరకూ తెలుసును. కనుక యీ సమయంలో ధాన్యం పంటకు ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లు తిరిగి పరిశీలించి అందులోవున్న లోపాలను గనుక సవరించినట్లయితే యీనాడు గోదావరి, కృష్ణానదుల క్రింద సాగవుతున్న భూములలో యిప్పటికంటే రెట్టింపు పంట అదనంగా పండడానికి అవకాశముందనే విషయం రైతులైన వారందరికి తెలుసు. అయితే యిందుకొరకు ప్రభుత్వం ప్రయత్నించడం లేదాని అంటే, ప్రభుత్వం కొంతవరకూ గట్టిప్రయత్నం చేస్తున్నమాట నిజమే. కాని వ్యవసాయ సౌకర్యాలకొరకు వినియోగింపవలయునని కేటాయించిన ధనంలో చాలావరకు వ్యర్థం అగుచుండుటవలన యీనాడు వ్యవసాయాభివృద్ధి కొరకు జరిగే ప్రయత్నాలు విఫలమవుతున్నాయనే విషయం అందరికీ తెలుసు. మంత్రివర్యులుకూడా రైతులే గనుక వారికి యీ విషయం ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. పైగా రైతులకూ, ఉద్యోగులకు మధ్యవున్న సంబంధబాంధవ్యాలు - అందులోని కష్ట సుఖాలు వారికి తెలిసియున్నప్పటికీ - పదే పదే ఏ విషయమూ జ్ఞప్తిచేయక

పోయినట్లయితే అది కార్యరూపంలోకి రాదు గనుక యీ విధంగా తిరిగి చెబుతున్నాను.

ఇరిగేషనుకు సంబంధించినంతవరకూ కాల్వలనుండి భూములకు నీరు సప్లయి చేయడం అవసరం గనుక, కృష్ణా మొదలైన నదులనుండి కాల్వలు త్రవ్వారు. అందుకు కోట్లాది రూపాయలు వినియోగించారు. అందువలన సకాలంలో భూములకు కావలసిన నీరు కాల్వలగుండా ప్రవహిస్తున్నది. నీరు వచ్చినంత మాత్రాన వరిపంట పండుతుంది అనుకొనడం భ్రమే అవుతుంది. నీరు పొలాలకు రావడానికి ఏర్పాట్లు ఎంత అవసరమో, అవసరం లేనప్పుడు వరి పొలాల్లోనుండి నీరు బయటకు పోవడానికి ఏర్పాట్లు చేయడం అంతకంటే ముఖ్యం. డ్రైనేజి సౌకర్యాలు లేకుండా పొలాలకు నీరు అధికంగా సప్లయి చేయడంవలన నష్టమేగాని లాభం ఏమాత్రమూ ఉండదు. అందువలన డ్రైనేజి సౌకర్యాలకు సంబంధించిన విషయాల్లో ప్రభుత్వం యింకా అధికంగా శ్రద్ధ తీసుకోవలసియున్నది. డ్రైనేజి సౌకర్యాలు సరిగా లేకపోవడం వలన, కృష్ణాజిల్లా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలోని పల్లపుసేద్యం అనేక యిబ్బందులకు లోనయి, నష్టపడడం జరుగుతున్నది. దీనివలన ఆహారోత్పత్తి చాలా దెబ్బ తింటోందని నేను మనవి జేస్తున్నాను: అయితే ఇరిగేషన్ కొరకని Executive Engineer, Sub-division officer మొదలైన కొంతమంది ఉద్యోగులను నియమించారు. వీరందరూ పొలాలకు నీరు సప్లయి చేయడంతోనే తమ పని పూర్తి అయిందని భావిస్తున్నారు. గాని డ్రైనేజి ఏర్పాట్లు గురించి ఎటువంటి ప్రయత్నాలూ చేయడంలేదు. అందువలన డ్రైనేజి సౌకర్యాలు అధికంగా కలిగించడానికి, ప్రతి డివిజనులోను ఒక సబ్‌డివిజన్‌ను ఏర్పాటుచేసి, డ్రైనేజి సౌకర్యాలు కలిగించడం తమ ముఖ్యమైన విధిగా గుర్తించినట్లయితే యిప్పుడు పండే పంటకంటే రెట్టింపుపంట అవనంగా పండడానికి అవకాశముంది. అప్పుడే అధికాహారోత్పత్తి కొరకు మనం ఖర్చుపెట్టే ప్రతిపైసాకూడా సద్వినియోగమవుతుందని నేను మనవి జేస్తున్నాను.

ఈమధ్య భారతప్రధాని పండిట్ నెహ్రూ ఒక ప్రకటనగావిస్తూ అందులో రాష్ట్ర ముఖ్యమంత్రులే వ్యవసాయశాఖను తీసుకొని వారే నడిపినట్లయితే బాగుంటుందని తమ అభిప్రాయం వెలిబుచ్చారు. అయితే అధికాహారోత్పత్తి విషయంలో ఒక్క వ్యవసాయశాఖే దానికి ప్రధానంగా సంబంధించిందికాదు. రైతులకు పెట్టుబడులు కావలయునంటే వాటిని వారు సహకారశాఖద్వారా పొందవలసియున్నది. అందువలన సహకారశాఖకు వ్యవసాయశాఖకు సంబంధం ఉందన్నమాట. ఈ విధంగానే విద్యుచ్ఛక్తిశాఖకు. మిగతా యితరశాఖలకు వ్యవసాయశాఖతో చాలా సంబంధం ఉంది. గనుక ఈ విధంగా కాకుండా 'అధికోత్పత్తిశాఖ' అని ఒక ప్రత్యేకశాఖను ఏర్పాటుచేసి దానిని ముఖ్యమంత్రిగారే నిర్వహించి యితర

శాస్త్రజ్ఞులనుండికూడా తగిన సహకారము పొందుతూ దానిని నడిపినట్లయితే అప్పుడు అధికోత్పత్తి మంచి ప్రాధాన్యం వస్తుంది. తద్వారా ఉద్యోగులలోనైతే నేమి ప్రజలలో నైతేనేమి సరియైన ఉత్సాహం బయలుదేరి ఆచరణలో అధికాహారోత్పత్తి ఉద్యమం జయప్రదం కాగలదని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా కొన్ని departments లో యీ విషయానికి సంబంధించి జరుగుతున్న జాప్యంవలనకూడా ఆహారోత్పత్తి దెబ్బతింటున్నదని చెప్పక తప్పదు. ఉదాహరణకు గోదావరి, కృష్ణా నదుల ప్రాంతాలలోని లంకలలో ప్రతిఏటా జొన్న, వరి కొర్ర మొదలైన ఆహారధాన్యాలు లక్షలాది ఎకరాలలో వేలకొలది టన్నులు పండించడానికి అవకాశముంది. అయితే ఈ లంకలన్నీ ప్రభుత్వంయొక్క సొత్తుగానే యింతవరకూ వున్నవి. అవే గనుక రైతుల స్వంతమైనట్లయితే వారు తమ యిష్టమువచ్చినప్పుడు ఆ లంకలలో సేద్యంచేసి అధికంగా ఆహారధాన్యాలను పండించడానికి వీలుంటుంది. కనుక ప్రభుత్వం వెంటనే వేలంపాటల ద్వారా వీటిని రైతులకు స్వాధీనం చేసినట్లయితే అందువలన ఎంతో లాభముంటుందని మనవి జేస్తున్నాను.

అందుకొరకు Revenue Department వారు తగుశ్రద్ధ తీసుకొని, యీ విధంగా వేలం వేయడంలో అకారణమైన జాప్యం జరుగకుండా May నెల ఆఖరులోగా గాని, June 15 వ తేదీలోగా గాని, రైతుల స్వాధీనంలోకి యీ లంకలు వచ్చే విధంగా ఏర్పాట్లు చేయవలసిందిగా కోరుతున్నాను.

అధికాహారోత్పత్తి సాధనకు సూచనలు ఇవ్వగలిగిన శాసన సభ్యులతోను, మంచి అనుభవం గలిగిన రైతులతోను, కొంతమంది technical experts తోను ఒక కమిటీని వేయవలయును. వారు అధికోత్పత్తికి సంబంధించి, ఇంతవరకు జరిగిన కృషిని సమీక్షించి, ఇకముందు చేయవలసిన కృషికి నవీన పద్ధతులను సూచించవలయును. అలాంటి కమిటీని నియమించవలయునని కోరుతూ నాకీ అవకాశమిచ్చినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదములు తెలుపుచున్నాను.

**శ్రీ బి. నరసింహారెడ్డి:** (సూర్యాపేట-జనరల్) అధ్యక్షా, గవర్నరు గారి ఉపన్యాసం మన ప్రభుత్వ వ్యవహారాలు చాలా అభివృద్ధిలో ఉన్నవని చెప్పుచున్నది. కాని గ్రామ ప్రజలతో నిత్యం సంబంధం ఉన్న మాబోటి వారికి ఆ అభివృద్ధి ఏదశలో ఉన్నదో మాత్రం అవగతం కావడంలేదు. దైనందిన పరిపాలనా వ్యవహారాలను చూచిన ఆ అభివృద్ధి చాలా వక్రమార్గంలో law and order కు వ్యతిరేకంగా కనిపిస్తున్నదని మనవి చేయుచున్నాను. బాధ్యత గలిగిన అధికారులను నేను బాహాటంగా బయటపెట్ట దలచుకున్నాను. నాయబ్ తాసిల్‌దారు లాంటి బాధ్యతగల అధికారులు చట్టాలను లెక్కచేయకుండ తమ అనుయాయులకు, తమకు సర్వవిధాలా సౌకర్యాలు కలిగించే

భూస్వాములకు అనేక అవకాశాలను కల్పిస్తున్నారు. వర్గాలకు సంబంధించిన సందర్భాలలో భూస్వాములను, పార్టీలకు సంబంధించినప్పుడు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం పరిపాటైనది. వారి అనుయాయులకు ఉపకరిస్తుందా, లేదా ? అనే ఒక జండా రూలునే వారు పాటిస్తున్నారు.

పంచాయతీ ఎన్నికలను నిర్వహించు రిటర్నింగు ఆఫీసరు బాధ్యత ఎంత సున్నితమైనదో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. సూర్యాపేట తాలూకాలో నాయబ్ తాసిల్‌దారు రిటర్నింగు ఆఫీసరుగా ఒకసారి వ్యవహరించారు. ఆయన నియామకం జరిగినప్పుడే మేము ''కంచె చేను మేసే పరిస్థితి'' అని అనుకొన్నాము. పంచాయతీబోర్డు ఎన్నికలకు **50** నామినేషన్లు వచ్చినవి. ఆ ప్రకారం ఎన్నికలు జరిగిన కాంగ్రెస వోటమి తధ్యమని రిటర్నింగు ఆఫీసరైన ఆ నాయబ్ తసిల్‌దారు గారికి బాగా తెలుసును కనుక scrutiny లోనే కాంగ్రెసుపార్టీకి విజయాన్ని తెచ్చిపెట్టినారు. **50** నామినేషన్లలో **30** మంది నామినేషన్లను reject చేయడం జరిగింది. అలా reject చేయుటకుగల కారణాలు వివరించిన ఎవరికైనా ఆశ్చర్యాన్ని కలిగించక తప్పదు. గ్రామంలో ఉన్న లిస్టుకు, తాహసిల్ ఆఫీసులోని లిస్టుకు serial number లో తేడా వచ్చింది. నామినేషన్ వేసిన అభ్యర్థులు గ్రామంలోని లిస్టును ఆధారం చేసుకొని ఆ serial number ను వేశారు. తన దగ్గరి లిస్టు ప్రకారం serial number లేదని వారి నామినేషన్లను, పత్రాలను కొట్టివేయడం జరిగింది. కాంగ్రెస్‌వారికి తహసిల్ ఆఫీసులోని లిస్టు రిటర్నింగు ఆఫీసులోని లిస్టు బాగా తెలుసు అందుకు కారణం మనవిచేయ నవసరంలేదు. హరిజనులు ''మాదిగ'' అని తెలుపనందున హరిజన అనే పదం Constitution ప్రకారం చెల్లదని **25** మంది పేర్లను కొట్టివేశారు. డిప్యూటి కలెక్టరుకు appeal చేసుకోగా వారు వాటిని గురించి నిర్ణయించుటకు అధికారంలేదని ఉత్తర్వులు ఇచ్చారు. ఆ లోపల ఇచ్చిన తీర్పులు చెల్లనేరవనికూడ తీర్పు ఇవ్వడం జరిగింది. ఆ విధంగా **50** నామినేషన్లలో **35** మంది నామినేషన్లు కొట్టివేయడం ద్వారా కాంగ్రెస్‌వారికి విజయం కలిగింది. ఆ గ్రామంలో ఎన్నికలు లేకుండా పోయినవి. ముగ్గురు కమ్యూనిస్టు అభ్యర్థులున్నా అధికసంఖ్యాకులు కాంగ్రెస్‌వారు అయినందున వారిని ఎన్నుకొని ప్రయోజనంలేదనే ప్రచారం ప్రారంభించారు. దానివల్ల ప్రజలలో నిస్పృహ జనించింది. ఒక clerical mistake ను ఆధారంగా చేసుకొని బాధ్యతగల రిటర్నింగు ఆఫీసరగు నాయబ్ తహసిల్‌దారు ఆ విధంగా వ్యవహరించడం ఎంత పక్షపాతమో చెప్పకనే అర్థమౌతున్నది. Law and order ను కూడా పాటించడంలేదు.

**Small Savings** ఉద్యమం ఎంతో పవిత్రమైనది. దానిని ఎవ్వరూ కాదనలేరు. కాని బాధ్యతగల అధికారులు దానిలోకూడ అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్నారు. సూర్యాపేట తాలూకాలో ఈ ఉద్యమంక్రింద దాదాపు లక్ష **50**

చేల కూలీలు పడేలు, పాక్వారీలు వసూలుచేశారు. నాయిబ్ తహసీల్‌దారు మాగతి, గోపాలరెడ్డి అనే ఇద్దరు కంట్రాక్టర్లకు ఏజెన్సీ ఇచ్చారు. అందువల్ల ఆ నగలు చేసిన కమిషన్ నరేల్, పాక్వారీలకు పక్కకు ఎగా పోయింది. ఒకసారి ఆ కంట్రాక్టర్లు దుకాణాలకుపోయి వారి రిజిస్టర్లను గూర్చిన వారు ఎటువంటివారో విచారించవచ్చును. ఆ విషయాన్ని పత్రికల ద్వారా మేము ప్రకటించాము. అవి ఇంకా ప్రజలు మారి ముక్కుమీద వ్రేలు వేసుకున్నారు

కాంపాడు అనే గ్రామంలో పంచాయతీ బోర్డుకు ఒక కమ్యూనిస్టు అభ్యర్థి ప్రెసిడెంటుగా ఎన్నికయ్యారు. ఐదవ్వాలు ప్రెసిడెంటు ఆ గ్రామవు పెత్తందారు. ఆయన కమ్యూనిస్టు వ్యక్తియైన క్రొత్త ప్రెసిడెంటుకు ఆఫీసు రికార్డులను అప్పజెప్ప లేదు ఆ విషయం గురించి పెటిషన్లు పెట్టగా పంచాయతీ ఆఫీసరు వచ్చి విచారణ చేస్తారుగాని ఇంతవరకు action ఏమియు జరుగలేదు. ఎన్నికలు జరిగి ఆరునెల లైనప్పటికి ఆ పాత ప్రెసిడెంటుగారే అధికార ప్రెసిడెంటుగా వ్యవహరిస్తున్నాడు. అలాగే ఈనాడు మాతో పోటీచేసి ఓడిపోయిన కాంగ్రెస్‌వారు ఉన్నారు. ఓడి పోయినా వారికే అన్నింటిలోనూ స్థానమున్నది. తాలూకాల్లో తహసిల్‌దార్లుగా, జిల్లాలలో కలెక్టర్లుగా చలాయిస్తున్నారు.

అలాగే ఒక భూస్వామి ఒక రక్షితకౌల్‌దారుకుండి భూమిని కాజేస్తున్నట్లు ఎన్నో పెటిషన్లు పెట్టుకున్నాడు. ఏమియు కాలేదు. చివరకు తహసిల్‌దారుకు ఫిర్యాదుచేయగా ఆయనగారు వచ్చి ఆ భూస్వామినుండి భూమిని ఇప్పించకపోగా ఆ కౌల్‌దారు యొక్క రక్షిత ఫారమును గూడ రద్దుచేశారు.

మిస్టర్ స్పీకర్: ఈ విధంగా కథలు చెప్పుతూ ఉన్నచో ఆరునెలలకైనా అంతముకాదు. మీ principles గురించి చెప్పాలి.

శ్రీ బి. యల్లారెడ్డి: (బుగ్గారం) Complaints చేసిన వాటిని మీరు అసత్యమనుకుంటారేమోనని వారు ఉదాహరణలతో వివరిస్తున్నారు.

శ్రీ బి. నరసింహారెడ్డి: ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం 13 బావులకు సబ్సిడీ ఇచ్చింది. ఆ విషయం పైకి పొక్కనివ్వకుండా కాంగ్రెసు పార్టీ కార్యకర్తలకు, వర్కింగ్ కమిటీ సభ్యులకు పంచిపెట్టారు. కావలంటె దానిని నేను బుజావు చేస్తాను.

ఇక కమిటీలో ఒక Social workerను మరొక agriculture workerను వేస్తారు. ఆ agriculture worker రైతుబిడ్డ మాత్రం కాదు, 50, 60 వేల ఎకరాల భూమిగల సూర్యాపేట దేశముఖ్ తమ్ముడు. ఈ

విధంగా ''కంచే చేను మేసిన రీతిని'' కాంగ్రెస్ వారు తమ అనుయాయులైన భూస్వాములకు సౌకర్యాలను కలుగ జేస్తున్నారని మనవి చేస్తున్నాను ఈ విధంగా పార్టీల వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీకి: ప్రజల సమస్యలలో భూస్వాములకు సౌకర్యాలు కలుగ జేసే పద్ధతిని రూపొన్నగా పెట్టుకున్నారనే కఠోరమైన వార్తను మీ ద్వారా సభవారికి తెలియ జేయుచుకు చింతిస్తున్నాను

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ: (ఖమ్మం - జనరల్) అధ్యక్షా! గవర్నరుగారి ప్రసంగంపై నిన్నటినుంచి మనం మాట్లాడుకొంటున్నాము. గవర్నర్ గారు ఉపయోగకరమైన ప్రభుత్వ కార్యక్రమాలన్నింటినీ వివరిస్తూ చక్కని ఉప న్యాసం ఇచ్చినందుకు వారికి అభినందనలు తెలుపుతున్నాను. నిన్న ప్రతి పక్షాల సభ్యులు విమర్శలు జరిపారు శ్రీ బద్దం ఎల్లారెడ్డిగారి ఉపన్యాసంలో కొండను తవ్వి, ఎలుకను పట్టడం మినహా, వారికి గవర్నర్ గారి ఉపన్యాసంలోని ప్రయోజనకర కార్యక్రమాలేవి కనిపించినట్లు లేదు Land Reforms గురించి మనం త్వరలోనే చర్చించుకోబోతున్నాము, గనుక దానిని గురించి ఇప్పుడు విమర్శలు అనవసరం మెహతాకమిటి సలహా ప్రకారం, యావత్ భారతదేశం లోను మొట్టమొదటగా మన రాష్ట్రం ప్రయోగాత్మకంగా ప్రతి జిల్లాలోను ఒక పంచా యితీ సమితిని ఏర్పాటుచేసి విప్లవాత్మకమైన పంథాను ప్రవేశపెట్టింది. ఈనాడు ఉభయ సభలలోను ఈ పంచాయితీ సమితులను గురించిన విమర్శలే వినిపిస్తున్నాయి. ఆ సమితులలో తమకు ప్రాతినిధ్యం ఇవ్వబడలేదనే విమర్శలు ఎక్కువగా విన వస్తున్నాయి. సమితులను ఏర్పాటుచేసిన ప్రాంతాలలో పలుకుబడిలేని పార్టీలకు ప్రాతినిధ్యం ఇవ్వడం సబబు కాదని మనవి చేస్తున్నాను. శ్రీ కాశిరెడ్డిగారు మాట్లా డుతూ, కుల, మత ద్వేషాలనే పెద్దపెద్ద మాటలను వాడారు. వారు ఆమాటలతో బహుశా ప్రజలను సమ్మోహితులను చేయవచ్చునేమో కాని, శాసనసభలోని సభ్యులు ఆ మాటలకు మోసపోరని నేను చెబుతున్నాను. ఈ సమితులలో nominate చేయబడ్డ సభ్యులు జిల్లాకలెక్టర్ బంధువులు, రైతులు అని నిన్న రాజు గారు చెప్పారు. కలెక్టర్‌లు ఎప్పుడూ ఒకేచోట ఉండేవారు కాదు. వారిపై ఇట్టి ఆరోపణ చేయడం న్యాయంకాదు. వారికి అట్టి పక్షపాతం ఉంటుందని నేననుకోను. ప్రజలు కాంగ్రెస్‌పై విశ్వాసముంచితే అది ప్రజల తప్పా? యని, నేను ప్రతిపక్షసభ్యులను అడుగుతున్నాను. ''టోటాలిటేరియానిజం'' అనే పెద్ద మాటలు వారు వాడినట్లు నాకు జ్ఞాపకం. మా ప్రభుత్వం ''టోటాలిటేరియన్'' ది అయితే, ప్రతిపక్షసభ్యులు ఇక్కడ ఎలా కూర్చున్నారని అడుగుతున్నాను. అధి కారం వికేంద్రీకరణ చేయాలనే ముఖ్యోద్దేశ్యంతో ఈ సమితులేర్పాటు చేయ బడ్డాయి.

అధికాహారోత్పత్తి ఆవశ్యకతను గురించి, గవర్నరుగారి ఉపన్యాసంలో చాలా ఎక్కువ చెప్పడం జరిగింది. దానిని సాధించడానికి మనకున్న ఇబ్బందులను

లోపాలను గురించి, అన్నిరాష్ట్రాల వ్యవసాయమంత్రుల సమావేశంలో చర్చించ
డం జరిగింది. పరిపాలనా వ్యవస్థలోని ప్రతిబంధకాలు, ప్రణాళికలోని లోపాలు
దీనికి ప్రధాన కారణాలు. వీటిని అతి త్వరలోనే తొలగిస్తారని నేను తలుస్తున్నాను.
ఆంధ్రరాష్ట్రంలో 35% వరకు ఆహారోత్పత్తిని సాధించగలమని తేలుతుంది. మన
ఆహారమంత్రిగారైన శ్రీ తిమ్మారెడ్డి ఉపన్యాసం చూస్తే చాలా 'ఆప్టిమిస్టిక్' గా
ఉంది. మనదేశంలో వందకోట్ల జనాభాకైనా మనం పోషించగలమని చెప్పారు.
అది అక్షరాల నిజం. కొన్ని ఇబ్బందులవల్ల మనం ఆహారోత్పత్తిని సాధించలేక
పోతున్నాము. జపాన్ సాగు పద్ధతిని సరిగా అర్థం చేసుకోకపోవడం, ఎరువులకొరత,
Minor Irrigation Schemes ను మనం అమలు జరుపుకోలేక పోవడం, వీటి
వల్ల ఆహారోత్పత్తిని ఎక్కువ సాధించుకోలేక పోతున్నాము. మన ప్రభుత్వం ఒక
ఎరువుల factory ని పెట్టిన రైతులు ఎక్కువగా intensive cultivation చేస్తూ,
పచ్చిఎరువులను రైతులే ఎక్కువగా తయారుచేసుకొన్నచో అధికాహారోత్పత్తిని
మనం తప్పక సాధించవచ్చును.

Small scale industries గురించి నేను కొన్ని విషయాలు ప్రభుత్వానికి
తెలియజేయదలచాను. ప్రభుత్వం Bodhan లో Newsprint Factory ని
పెట్టాలనుకొంటున్నది. Paper తయారు చేయడానికి కావలసిన వెదురు మనకు
చాలా ఉంది. కర్నూలులో కూడా ఒక పేపరుమిల్లు 50 టన్నుల capacity గలది
పెట్టినచో, దానికి కావలసిన వెదురు నల్లమల forests నుంచి supply అవుతుంది.
కాబట్టి అక్కడకూడా Paper Mill ను ప్రభుత్వం స్థాపిస్తుందని ఆశిస్తున్నాను.
ప్రభుత్వమునకు funds లేకపోతే బైటివారు పెట్టుకొనే అప్లికేషనుల గురించి అయినా
ప్రభుత్వము ఆలోచిస్తుందని నేను భావిస్తున్నాను. ఇంకా అనేక విషయాల గురించి
మాట్లాడవలసి వున్నప్పటికి సమయంలేదు. కనుక అతి ముఖ్యమైన వాటిలో
కొన్నింటిని గురించి మాత్రమే ఇప్పుడు చెప్పదలచుకొన్నాను.

Integration వల్ల ఉద్భవించిన problems ను solve చేయటానికి మన
ప్రభుత్వము ఎన్నో ప్రయత్నములు చేస్తున్నది. అయినప్పటికి యింకా solve
కావలసిన problems అనేకం ఉన్నవి. తెలంగాణా ఉద్యోగుల, ఆంధ్ర ఉద్యో
గుల ఉద్యోగాలను నిష్పాక్షికదృష్టితో ఆలోచించి న్యాయముగా integration
వ్యవహారము చూడాలని నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను. Heads of the
Departments లో కొన్ని కేసులలోవున్న facts కమిటీలముందు పెట్టబడటంలేదని
కమిటీలుకూడా నిష్పాక్షికంగా వ్యవహరించటంలేదని తెలుస్తున్నది. అలాంటి
విషయములు ప్రభుత్వదృష్టికివస్తే వాటిని గురించి ఆలోచించాలని కోరుతున్నాను.
కమిటీచేసిన పనిని 'రివ్యూ' చేయటానికి ఒక జ్యుడీషియల్ కమిటీ నొకదానిని
వేస్తే బాగుంటుందని నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఈ జ్యుడీషియల్
కమిటీముందు represent చేసుకొనటానికి ఆఫీసర్లకు హక్కును కల్పించి తమ

ఇబ్బందులను కమిటీకి చెప్పుకొనే అవకాశాన్ని వారికి కల్గించాలనికూడా నేను కోరుతున్నాను.

వరద నివారణకు తాత్కాలిక చర్యలవలన ప్రయోజనం ఎక్కువగా వుండదు. Deforessation వల్ల ఈ వరదలు ఎక్కువ అవుతాయని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. Afforestation స్కీమును తీసుకొని పనిచేయాలని కోరుతూ ఇంతటితో నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా! గవర్నరుగారు ఉభయ సభలకు ప్రప్రథమంగా మొదటిసారి తమ ఉపన్యాసమును ఇచ్చారు. కాని వారి ఉపన్యాసము 'ఉభయ కుశలోపరి' అని చెప్పినట్లుగానే ఉంది. వారి ఉపన్యాసము 'అంతా బాగానే వున్నారు. అన్ని పరిస్థితులు బాగానే ఉన్నవి' అన్న ధోరణిలో నడిచింది. కాని గ్రామ జీవితానికి సంబంధించిన విషయాలేవీ వారి ఉపన్యాసములో లేవు. కేవలము ఒక బహిరంగ సభలో ఉపన్యసించినట్లు వుంది కాని ఉభయ శాసన సభల సమావేశములో మాట్లాడిన ఉపన్యాసము వలె లేదు. జరిగిన విషయాలు చెప్పి జరిగేవి బాగానే వుంటాయని చెప్పారు. ఉపన్యాసం ఇచ్చిన గవర్నరుగారు, వారి ఉపన్యాసమును విన్న సభ్యులు అంతా బాగానే వున్నారు. కాని గ్రామ సంగతులు మాత్రము చాలా విషాదముగా వున్నవి. వారు తమ ఉపన్యాసములో Law and Order బాగా జరుగుతున్నదని చెప్పారు. ప్రభుత్వం తరఫున వున్న వారందరి Law, Order లో వున్నట్లు, ప్రజల తరఫున మాత్రమే law breaking గా వున్నట్లు మనం చెప్పకోక తప్పదు.

ప్లానింగ్ బాగా పని చేస్తున్నదని వారి ఉపన్యాసములో సెలవిచ్చారు. కాని జరుగవలసినంత జరగటం లేదు. 'గాడిదలను మేపితే ఆవులు పాలిస్తాయా?' అని ఒక మంత్రిగారు ఒకచోట అన్నట్లుగా విన్నాను. ప్లానింగ్ విషయంలో ప్రభుత్వాను గాడిదలను మేపుతూ ఆవులను పాలిమ్మని అడుగుతుంది. కంట్రాక్టర్లకు, వారి అనుయాయులకు కావలసిన స్థలములలో అధికారములు ఇచ్చి ప్రజలు సహాయ పడాలని అడుగుతున్నారు. అధికారులు ఆ ప్రాంతాలకు వెళ్ళినప్పుడు arrangements సరిగా వున్నాయా? లేదా? అనే చూస్తారు. కాని, అచ్చటి ప్రజల సంగతి, కూలీల సంగతి ఆలోచించరు. ప్లానింగ్‌లో గాడిదలు మేస్తున్నాయి. ఆవులు పాలు ఇవ్వవలసి వస్తున్నది.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ : (ఖమ్మం జనరల్) On a Point of order, Mr Speaker. ఇచ్చట 'గాడిద' అనే పదమును ఉపయోగించవచ్చునా? అది పార్లమెంటరీ పదమా?

మిష్టర్ స్పీకర్ : మనుష్యులను గాడిదలు అని అనకూడదు. గోపాల కృష్ణయ్యగారు ఆ వచనాన్ని ఉపసంహరించుకోవాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నేను మనుష్యులను అనలేదండి.

మిష్టర్ స్పీకర్ : గాడిదలని ఎవరిని అన్నారు ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : "గాడిదలకు మేతవస్తే ఆవులు పాలు ఇస్తాయా ?" అని సామెత వుంది.

మిష్టర్ స్పీకర్ : మీ ఉపన్యాసంలో 'గాడిదలు' అని ఎవరిని compare చేశారో చెప్పాలి. లేకపోతే ఆ మాటను మీరు ఉపసంహరించుకోవాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ప్రజల డబ్బును, ప్రభుత్వ డబ్బును అన్యాయంగా తినేవారు గాడిదలు.

మిష్టర్ స్పీకర్ : ఏది అన్యాయమో, ఏది న్యాయమో మీరు ఎలా చెప్పగలరు ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అలా చెప్పలేని స్థితిలోనే మనము వుంటే నేను ఉపసంహరించుకొంటాను. ప్లానింగ్‌కు బండ్ల క్రింద డబ్బు వసూలు చేయాలని ఆఫీసర్లకు ప్రభుత్వం తెల్పింది. మీరు loans కు పూర్తి డబ్బు ఇవ్వలేదు కనుక 100 కి 3-0-0 రు ఇస్తే మేము మరొక పేరున బాండు కొంటాము అని చెప్పి అదనంగా మరి కొంత డబ్బును వసూలు చేశారు. కాని మన భూమి ఋణాలు రెండవ రోజున మొత్తం వసూలు అయినందున ఆ మరునాడే 'మీరు అదనంగా వసూలు చేయవద్దని' ఆఫీసర్లకు టెలిగ్రాము వచ్చింది. వసూలు చేసిన డబ్బు తహసీల్దారవద్ద, కలెక్టర్ల వద్ద వుంది కాని తిరిగి ఆ డబ్బు ప్రజలకు అందచేయ లేదు. ఈ విధంగా చేస్తే ప్లానింగ్ అభివృద్ధి తగ్గి ప్రజలలో హుషారు తగ్గుతుందని మనవి చేస్తున్నాను.

ఇక ఖర్చుల విషయం వుంది. నాగార్జున సాగర్ ప్రాజక్టు ప్రాంతములోని 60 మంది కార్మికులు ఎండా కాలములో ఆచోటు వదిలి వెళ్ళిపోవటానికి కారణం వివాదములు కావు. ప్రభుత్వము ఇస్తున్న డబ్బు వారి కష్టములను తీర్చకపోవటమే దానికి కారణము. కలరా వచ్చినా తగిన వైద్య సౌకర్యములు లేవు. కార్మికులకు కావలసిన సౌకర్యములు ఏమిటో తెలుసుకొనే వారే అక్కడ లేరు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఇంకా డబ్బు కేంద్ర ప్రభుత్వము నుండి రావలసి వుందని ప్రభుత్వము ఎప్పటినుండియో చెపుతున్నది. అది రావటానికి ఇంకా

ఎంత కాలము పడుతుందో తెలియటం లేదు. వెంటనే మన ప్రభుత్వము ఖచ్చిత మైన attitude తో కేంద్ర ప్రభుత్వమును ఇవ్వవలసిన డబ్బును వెంటనే ఇవ్వవల సిందిగా కోరాలి. టి. టి. కృష్ణమాచారిగారు శుక్రాచార్యులు మాదిరిగా అడ్డం పడినారు. ఆయన ఇప్పుడు పోయి వి. టి. కృష్ణమాచారిగారు అక్కడ కూర్చు న్నారు. వారు అక్కడ ఉన్నంతకాలము ఆంధ్ర అభివృద్ధి జరుగదని యథార్థంగా చెప్పక తప్పదు. అందువలన సరాసరి మన ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రి వద్దకువెళ్ళి వి. టి. కృష్ణమాచారి గారు మాకు సహాయం చేయరు, ఆయన మొదటి నుంచి నందికొండ ప్రాజెక్టుకు ప్రత్యక్ష విరుద్ధంగా ఉన్నారు; ఆయనమాట మీరు వినవద్దు; మేము ఇంతచేస్తుంటే మీరు ఎందుకు సహాయం చేయరు - అని తీవ్రంగా అడుగవలసి ఉన్నది. ఏదో ప్రయత్నం చేస్తున్నాము అంటే కాదు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మొత్తంమీద చెప్పుకోవలసినది ఇది ఒక్కటే సమస్య.

ఇక విద్యా విషయం తీసుకుని ఆలోచించుదాము. Efficiency పడి పోయింది విద్యార్థులలో అని అంటున్నారు. పొరపాటున ఏ విద్యార్థి అయినా 80 %, 90 % మార్కులు తెచ్చుకుని ప్యాసయినట్లయితే వానికి పైన ఎక్కడా సీటు రాదు. అభిమానం ఉన్నవారికి మెడికల్ కాలేజీలలో సీటు వస్తుంది; M.Sc. కి సీటు వస్తుంది. పైగా ఉద్యోగం కూడా వస్తుంది. మనం ఎందుకు చదవాలి అని ఇతరులు అనుకుంటారు. మనం ఎరిగి ఉన్న మంత్రిగాని, శాసన సభ్యుడు గాని ఎవరైనా ఉన్నాడా; వాణ్ణి పట్టుకుంటే ఉద్యోగం వస్తుంది; చదువుకోడం ఎందుకు - ఈ రకమైన ధోరణి వస్తుంది; అధికారులతో Efficiency దృష్ట్యా కాకుండా nepotism అభిమాన దురభిమానాలతో వ్యవహరిస్తుంటే, కలెక్టర్లు, I. G. P. ల day to day (దైనందిన) పరిపాలనా వ్యవహారాలలో మీరీ పని చేయండి అని interfere అయి పరిపాలన సాగిస్తుంటే, గవర్నరుగారు పరిపాలన అంతా హాయిగా జరుగుతున్నదని చెప్పినారు. జూబిలీ హాలులో మనం అందరము హాయిగా - ఆ సుమతిగారు ఎవరో పాడినారు; విన్నాం; ప్రపంచాన్ని మరిచిపోయాం. నాగార్జున సాగర్ నిర్మాణంలో tempo వచ్చేటట్లు అందుకు కావలసిన facilities అన్నీ వెంటనే కలుగచేయవలసిన అవసరం ఉన్నది. నిరుద్యోగం సంగతి; అది ఉండనే ఉన్నది అంటారు. మనకు legacy ఉన్నది; లేదని చెప్పను. నైజాం యొక్క నిరంకుశ రాజ్యంనుంచి వచ్చిన వారిలో కొందరికి ఉద్యోగాలు పోయినట్లయితే మనం తాపత్రయ పడనక్కరలేదు. వారిలో కొందరు నిరుద్యోగులైతే మనం దిగులు పడనక్కరలేదు. Capitalism పోతే ఇప్పుడు సుఖపడుతున్న వారిలో కొందరికి ఉద్యోగాలు పోవచ్చును. వారి సంగతి మనకు అక్కరలేదు. క్రింద తరగతి జనం నిరుద్యోగ స్థితిని ఆలోచించినప్పుడు ధరలు పెరిగిన సంగతిని గుర్తుంచుకోవాలి. ఉత్పత్తి పెరిగినదా అంటే పెరిగింది అని ప్రతి సంవత్సరము చెబుతున్నాము. ఉత్పత్తి పెరిగితే ధరలు ఎందుకు పెరగాలి? ఉత్పత్తి

పెరిగితే ధరలు తగ్గాలి. ఉత్పత్తి తగ్గితే ధరలు పెరగాలి. ఉత్పత్తి పెరిగింది; ధరలు పెరిగాయి అని అంటున్నారు. ఇది ఎలా ఉన్నది అంటే సంసారం పెరిగింది; ఇంట్లో కుండా పెరిగింది అన్నట్లున్నది. దీనికి కారణం ఆలోచించాలి. నిరుద్యోగం చాలా తీవ్రంగా ఉన్నది. భూసంస్కరణలను గురించి ఇప్పుడు నేనేమీ చెప్పను కాని ఒక్క సంగతి చెబుతాను. రు. 5 400 లు అనేది ఎందుకు పెట్టారు అనేది కళా వెంకటరావుగారు రేడియో ఉపన్యాసములో చెప్పారు. తెలంగాణా ప్రాంతములో ధరలు తక్కువగా ఉన్నప్పుడు రు. 3 600 లు పెట్టినారు; ఇప్పుడు ధరలు పెరిగాయి కనుక రు 5 400 లు పెట్టాము అని చెప్పారు కేంద్ర ప్రభుత్వం ధరలు తగ్గించుతామంటే, కాదు పెంచాలని అడుగుతున్నాము అని ఒక వంక చెబుతున్నారు. మరొక వంక ధరలు పెరిగాయి. కాబట్టి సీలింగు పెంచుతున్నాము అంటున్నారు. అదే పద్ధతిలో క్రింద తరగతులవారి జీతాలు పెంచుతారా? అంటే మీకు వర్తించదు అంటారు. ఈ anamoly ఏమిటో తెలియకుండా ఉన్నది. ప్రజానీకం పెరిగిన ధరలతో నానా బాధలు పడుతున్నారు. ధరల విషయమై ప్రభుత్వానికి ఒక సిద్ధాంతం ఉన్నదా? గవర్నరుకు తన జీతం, సభ్యులకు నెలకు రు. 150 లు వస్తున్నాయి. కాబట్టి మనకు బాధ లేదు. కాని గవర్నరుగారు మనం కలిసి ఈ 394 మందికి తప్ప తక్కినవారి క్షోభ అలాగే ఉన్నదని చెప్పక తప్పదు. ఈ విధానాన్ని మార్పు చేయక తప్పదు.

విద్యా సంస్కరణల విషయమై ఆలోచించినప్పుడు కాలేజీలను పెంచక తప్పదు. లోయర్ గ్రేడ్ ఉద్యోగులకు, గుమాస్తాలకే తప్ప I. A S. మొదలైన పై ఉద్యోగాలకు మనవారు రాలేకపోతున్నారు అని అంటుంటాము. అయితే M. A , M. Sc , చదివినవారికి ఉన్న అవకాశాలు ఏమిటి? ఆంధ్రదేశములో 150 మందికంటె M.A., M.Sc., చదవడానికి అవకాశాలు లేవు. Standards పడిపోక ఏమి అవుతాయి? 3 వ తరగతినుంచి మనం లెక్కవేస్తున్నాము. Nationalisation of text-books అనే మాట వింటున్నాము. ఆ మాట వింటేనే ఆశ్చర్యం కలుగుతుంది. Book sellers సరిగా పుస్తకాలను అమ్మడం లేదు. అందుచేత ప్రభుత్వం పుస్తకాలను అచ్చువేస్తున్నది. Nationalisation అనడానికి ఎవరి ఆస్తిని ఎవరు కాజేస్తారు? ప్రభుత్వం పుస్తకాలను అచ్చువేయవలసిందే. అయితే పిల్లలకు పుస్తకాలు రావే. ఇంతవరకు పుస్తకాలు లేవు. ఇక stand ards పెరగడానికి ఉపాయం ఏమిటంటే 15 పాఠాలుంటే మూడుపాఠాలు తీసివేస్తాను అంటున్నారు. మరొక నాలుగు రోజులలో తక్కిన పాఠాలు తీసివేస్తాము అంటారు. చివరికి మీ యిష్టంవచ్చిన ప్రశ్నలిస్తే ఇష్టంవచ్చిన మాస్టర్లు మార్కులువేస్తే మీ యిష్టంవచ్చినట్లు ప్యాసుకావడానికి D. P. I. నుంచి ఉత్తరువులు పంపుతాము అంటారు. ఈ పరిస్థితులలో standards maintain

కావడంలేదు అనుకోడం ఎందుకు ? నాకు కావలసిన వారిని ఉద్యోగం లోనికి తీసుకుంటాను. సర్వీసుకమీషన్ సెలక్టు చేస్తే ఉద్యోగం ఇవ్వవలసిన బాధ్యత నాకులేదు. "We are not going to surrender our rights to the P. S. C. But we will appoint as we please whoever it may be" అనే ధోరణిలో ముఖ్యమంత్రిగారు శాసన సభలోనే మనవి చేశారు. ఈ పద్ధతిలో నడుస్తుంటే పరిపాలన బాగా ఉన్నట్లేనా? ఆర్థిక విధానం బాగా ఉన్నట్లేనా? అయితే మేము చేసిన అభివృద్ధి పనులు మా కండ్లకు కనిపించడంలేదా అని అడుగుతారు. కనిపించకేమి? నేనేమీ గ్రుడ్డివాణ్ణి కాను. కాని జరుగవలసినంతగా జరగడంలేదు. రెండవ పంచవర్ష ప్రణాళిక మధ్య భాగంలో ఉన్నాను. ఇక రెండు సంవత్సరాలలో పూర్తి అవుతుంది. ప్లానింగు విషయంలో ఉత్సాహంగా చెప్పకో గలిగినది ఒక్క పంచాయితీ సమితులు సంతోషం. అయితే వాటిని ఎప్పుడు పెట్టారు, ఎక్కడ పెట్టారు? జిల్లా బోర్డు పరిపాలన ఉంటే ప్రమాదం వస్తుందేమోఅని ప్రజలు ఎన్నుకున్న విధానం నాశనం చేసి స్పెషలాఫీసర్లను పెట్టి వాడు ఏమిచేసినా ఊరిలో స్థానిక ప్రజలను కాకుండా పైవారికి జవాబుదారీపెట్టి పంచాయితీ సమితులు కొన్ని చోట్ల పెడతాము అన్నారు. ఆ మాదిరిగా decentralise చేస్తున్నందుకు సంతోషమే. అయితే జిల్లా పరిపాలన సంగతి చెప్పరేమి ? ప్రతితడవ పంచాయితీ సమితులు పెట్టామని మాత్రమే చెబుతారేమి ? ఈ సమితులను ఎక్కడ పెట్టారు ? జిల్లాకు ఒక చోట పెట్టారు. వారి అభిమానం ఉన్న మనుష్యులు వీటిలో ఇరుకోడానికి ఎక్కడ వీలుంటే, ప్రసిడెంటులుగాను సెక్రటరీలుగాను ఎక్కడ వారి బంధువులు, మిత్రులు ఉండడానికి ఎక్కడ వీలుంటుందో, అటువంటి ప్రదేశాలలోనే ఈ సమితులను పెట్టారు. Personal గా ఉంటుంది అని చెప్పడంలేదు. కాని వివరాలు కూడా చెప్పగలను. మంత్రుల తమ్ముళ్ళు, అన్నలు అంపరు ప్రశిడెంట్లు అయిన చోట్లు లేకపోలేదు. ఇటువంటి వారితో సమితులను ఏర్పాటు చేసినందుకు అభిప్రాయ భేదం ఉన్నదే కాని సమితులను ఏర్పరిచే విషయంలో అభిప్రాయ భేదమేమిలేదు. ఈ సమితులను ఏర్పాటుచేసే సిద్ధాంతాన్ని నేను ఒప్పుకుంటున్నాను. ప్రజాస్వామికం పేరుతో మీ వ్యవహారాలను "మీ" అంటే క్షమించండి—తమ వ్యవహారాలను, ప్రభుత్వ స్వంత మనుష్యుల వ్యవహారాలను అమలు జరుపుకోడానికి ప్రయత్నం చేస్తే అది సరిఅయిన విధానంకాదు. నేను yield కావడంలేదు. Point of order అయితేనే yield అవుతాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ : Point of order కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఎన్. జి. వో.ల జీతాల విషయమై ఒక కమిటీని వేశాము అన్నారు. సంతోషం. అధికారులందరు boycott చేస్తున్నామని

అంటే విధిలేక చేశారు అయినా సంతోషమే. వారు ఇచ్చినది ఏమిటి? Pay bill ఇప్పటికే పెరిగిపోయింది; ఇప్పుడు ఇవ్వగలిగింది ఏమీలేదు అని గవర్నరుగారు చెప్పారు. అయితే ఇక కమిటీ చేసేది ఏమిటి? కమిటీ రిపోర్టు ఇవ్వడం ఆలస్యం అయితే interim relief విషయమై ఒక ప్రకటన చేస్తామని కమిటీ వేసినప్పుడు చెప్పారు. సెప్టెంబరుకు కమిటీ రిపోర్టు వస్తుంది కాబట్టి ఇప్పుడు చేసేది ఏమీలేదు అని అంటున్నారు Interim relief ఇవ్వకపోయినా తరువాత ఏమైనా ఇస్తారా? అంటే, గవర్నరుగారు చెప్పనే చెప్పారు. ఇప్పటికే పెరిగిపోయింది. ఇక ఇవ్వ గలిగిందేమీలేదని, ఇచ్చేది ఏమీలేదని, కమిటీ ఇదివరకే నిర్ణయం చేసుకున్నది. అందుకోసమే కమిషన్ రూపంలో వేయుమంటే అట్లా కాకుండా ప్రభుత్వమునకు సంబంధించిన కమిటీగా వేశారు. కమిషన్ నిర్ణయాలైతే విధిగా అంగీకరించవలసి ఉంటుంది. కమిషన్‌లో గవర్నమెంటు మంత్రులు సభ్యులుగా ఉండడానికి వీలు లేదు. అందుచేతనే ఆర్థిక మంత్రిని కలిపి కమిటీ వేశారు ఒక విధంగా చూస్తే ఆర్థిక మంత్రిని కలిపి వేయడం మంచిదే, వారేమైనా చేస్తామని అంటే చేసే అవకాశం ఉంటుంది. వెనుక నందికొండ ప్రాజెక్టు విషయమై చర్చలు జరిగి నప్పుడు అంతా చర్చ పూర్తి అయినది కాదా, ఇంక తగాదా ఎందుకు అని దేశముఖ్ గారు అన్నారు. డబ్బుకోసమే తగాదా అని చెప్పాను. నేను డబ్బు ఇస్తాను, మీరు include చేస్తారా అని నందాగారితో ఆయన చెప్పారు. ఆ దృష్టితో చూస్తే ఆర్థిక మంత్రి ఇందులో ఉండడం మంచిదే. ఇతరులు ఎవరైన సభ్యులుగా ఉంటే పొరపాటున unanimity వస్తుందేమో, ఆ నిర్ణయాలను ఒప్పుకోవలసిన ప్రమాదం వస్తుందేమో అనే భయంతోనే కమిటీని వేశారు. ఏమైనా సహాయం చేస్తే సంతోషమే, అంతా Black picture ఇస్తున్నారు. మేము ఏదో చేయాలని అనుకుంటున్నాము అంటారా చాలా సంతోషం. ఏమైనా డబ్బు సహాయం చేస్తారా సర్వదా వారికి కృతజ్ఞుడనై ఉంటాను. లేదా సదా విమర్శించక తప్పదు. గవర్నరుగారి ఉపన్యాసము శాసనసభలకు ఇవ్వవలసిన రీతిలో లేదు. మా ఊరు వస్తే first class టీ పార్టీ ఇస్తే ఇవ్వవలసిన ఉపన్యాసం అది. సుమతిగారి గానంలో నిమగ్నులమై ప్రపంచాన్ని మరచి పోవచ్చు. గవర్నరుగారి ఉపన్యాసంలో ఏమీలేదు కాబట్టి ఇంటికి మేము హుషారుగా పోవాలనే అభిప్రాయంతోనే అధ్యక్షుల వారు సుమతి గారి సంగీతం ఏర్పాటు చేశారని అనుకుంటున్నాను. ఇంతటితో వందనాలు సమర్పిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ యస్ నారాయణప్ప: (గుత్తి-జనరల్) అధ్యక్షా ఉభయ శాసన సభల సమావేశము సందర్భములో శ్రీ గవర్నరుగారు యిచ్చిన ఉపన్యాసమునకు ప్రతిపాదింపబడిన అభినందన తీర్మానాన్ని నేను బలపరుస్తూ వున్నాను. ముఖ్యముగా గవర్నరుగారు తమ ప్రసంగములో ప్రస్తుతపు ఆహార ధాన్యాల హెచ్చు ధరలు గురించిగాని, రాష్ట్రము మొత్తం మీద వర్షా భావముచేత అక్కడ అక్కడ

పంటలకు విపరీతముయిన నష్టము సంభవించినందువల్ల ప్రభుత్వము తీసుకొన నున్న చర్యల గురించిగాని ప్రస్తావించకపోవడము చాలా విచారకరముగా ఉన్నది. అయితే వారి ప్రసంగములో ప్రభుత్వము యొక్క ముందు కార్య క్రమాన్ని చక్కగా విశదపరిచినారు. మన భారత ప్రభుత్వము ప్రతిపాదించి ఆమోదించిన ఆవడి తీర్మానము ప్రకారము సామ్యవాద సమాజాన్ని స్థాపించుటకు సహకార పద్ధతుల ద్వారా చిన్న, భారీ, కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయుటకు, మన రాష్ట్ర ప్రభుత్వము తీసుకొంటున్న శ్రద్ధాసక్తులను గురించి యీ ప్రసంగములో వివరించినారు. ఆంధ్రప్రదేశ్‌లో భారీ పరిశ్రమలను స్థాపించుటకు ప్రభుత్వము యత్నించుచున్నది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ సహాయ మును అర్థించినది. అయితే యింతవరకు రాష్ట్ర ప్రభుత్వము చేసిన ప్రయత్నములు సఫలము కాలేదు. ఇందులో ముఖ్యమంత్రిగారు చాలా ఆసక్తి చూపడము ముదావహము. అందుచేత త్వరలోనే కేంద్ర ప్రభుత్వమువారు రాష్ట్ర ప్రభుత్వము చేసిన ఒత్తిడిని అవగాహనము చేసుకొని యిచ్చటనున్న పరిస్థితులను గమనించి వెంటనే భారీ పరిశ్రమలు అనగా ఎరువుల ఫ్యాక్టరీ, చక్కెర ఫ్యాక్టరీ, నంబరు నూలు మిల్లుల నిర్మాణము కొరకు తగిన ఆర్థిక, సాంకేతిక సహాయమును చేయుదు రని ఆశించుచున్నాను. అంతేకాకుండా క్షామప్రాంతానికి నిలయమైన రాయల సీమ ప్రాంతాలలో యీతూరి కూడ కరువు సంభవించే చిహ్నములు కనిపిస్తున్నవి. ఆ ప్రాంతములో యింతవరకు వర్షములు కురియలేదు. ఇప్పటివరకు అచ్చటచ్చట కొద్దిగా వర్షాలు పడినచోట్ల ఎఱ్ఱభూములలో విత్తనములు వేయుట జరిగెను. వీటిలో వేరుసనగ పంటకు గొంగళిపురుగు పడి సంపూర్ణంగా పైరుకు నష్టమును కలిగించు చున్నది. లెక్కలువేసి చూడగా దాదాపు కొన్ని కోట్ల రూపాయల విలువ గల పంట రాయలసీమ ప్రాంతములో దెబ్బతినిపోయింది. ఈ విషయములు ప్రభుత్వము దృష్టికి తీసుకొని రాబడినది. ముఖ్యమంత్రిగారు, రెవిన్యూ మంత్రి గారు ఆయా జిల్లాల కలెక్టర్ల దగ్గరనుంచి యీ సమాచారమును సేకరించి తగిన చర్యలు తీసుకొంటామని శాసనసభలోను, యితరత్రా యిచ్చిన **Statements** లోను కూడ వెల్లడి చేసియున్నారు. అవసరమైన చర్యలు వెంటనే తీసుకున్నట్ల యితే రైతాంగములో ఉత్సాహాన్ని ధైర్యాన్ని కలిగించి వచ్చే ఆపదను ఎదుర్కొన డానికి అవకాశము ఉంటుందని నేను ఆశించుచున్నాను. రైతాంగములో యున్న యీ జుగుప్సను పోగొట్టి, రైతాంగమునకు ప్రభుత్వము అండగా నిలబడి తన సహాయ కార్యక్రమము ప్రారంభించెదగని భావిస్తున్నాను. ఇంతేకాకుండా రాయలసీమకు తుంగభద్ర దిగువ కాలువ వెన్నుముకవంటిది. ఈ కాలువ నిర్మాణము కొరకు రాష్ట్ర ప్రభుత్వము సకల విధముల ప్రయత్నము చేయు చున్నది. మొన్న జూన్ నెలలో మైసూరు ప్రభుత్వపు P. W. D. శాఖా మంత్రిగారు మన శాసనసభలో నున్నప్పుడు తుంగభద్ర దిగువ కాల్వ నిర్మాణ విషయములో మైసూరి వారితో సంప్రదించెదమని ముఖ్యమంత్రిగారు శాసనసభ

ప్రశ్నల కాలములో వెల్లడి చేశారు. ఇది చాలా ఆశాజనకముగా ఉన్నది. మన రాష్ట్ర ప్రభుత్వము, ముఖ్యమంత్రిగారు, యితర ప్రతిపక్ష శాసనసభ్యులు ఎన్నో పర్యాయములు విజ్ఞప్తులు చేసి, చేయవలసిన ప్రయత్నములన్నియు చేయుచున్నారు. గాని యింతవరకు కేంద్ర ప్రభుత్వ అధినేతలు, ప్లానింగు కమిషన్ పెద్దలు కనువిప్పి చూసి యీ విషయములో శ్రద్ధవహించలేదని చెప్పడానికి నేను సాహసిస్తున్నాను. అందుచేత మనము చేస్తున్న ప్రయత్నము సఫలము కాలేదు. రాయలసీమ ప్రాంతమునకు వెన్నెముకవంటి యీ దిగువకాల్వ నిర్మాణము జరుగకపోతే, అచ్చట ప్రజలు రెండుమూడు సంవత్సరముల కొకసారి క్షామమునకు గురికావలసి వస్తుంది. అందుచేత రాయలసీమ ప్రాంతాన్ని తరచూ క్షామపరిస్థితులనుండి తప్పించవలెనంటే యీ దిగువకాల్వ నిర్మాణముకొరకు మన రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వానికీ, Plann.ng Commission కు గట్టిగా నచ్చచెప్పి తగిన ఆర్థిక సహాయమును పొందవలసి ఉంటుంది. ఆ ప్రాంతములలో నివసించు పేద ప్రజలకు కూలినాలి చేసుకొనడానికి కూడ ఆధారము కలుగుతుంది. ప్లానింగు కమిషన్‌లో మన రాష్ట్రమునకు వెనుక గవర్నరుగా ఉండిన శ్రీ. C M. త్రివేది గారు ఉన్నారు. ఈ దిగువ కాల్వ డాముకు వారే ప్రారంభోత్సవము జరిపినారు. గనుక మన రాష్ట్ర ప్రభుత్వము వారితో సంప్రదించి, వారికి యీ విషయములో నచ్చచెప్పి కార్యము సాధించుకోవాలి. అట్లే మన ముఖ్యమంత్రిగారు మైసూరు ప్రభుత్వముతో కూడ త్వరగా సంప్రదింపులు జరిపి యీ కాల్వ నిర్మాణము తొందరగా అయ్యేటట్లు తోడ్పడుగని ఆశిస్తున్నాను. మరొక విషయమేమంటే వాణిజ్య పంటలపై అదనపు పన్ను వేయడము జరిగింది. ఈ పన్ను తాత్కాలికముగ వేస్తున్నట్లుగా ప్రకటించినారు. మరియు యీ పంటలపై సెస్సులు విధించాలని ఉత్తరువులను జారీ చేసినట్లు వార్తలు అందుచున్నాయి. ఈ విధముగా సెస్సులు యీ పంటలపై వేయుడము చాలా అన్యాయము. కనుక ఆ సెస్సులను వసూలు చేయికుండా ఆపవలసినదిగా ప్రభుత్వము ఉత్తర్వులను జారీ చేయాలని నేను కోరుచున్నాను. ఈ విషయములో ఎన్నో విజ్ఞప్తులు కూడా పంపించినాము. చిన్న పరిశ్రమల కేంద్రాలు అభివృద్ధికిగాను 37 లక్షలరూపాయలు ఖర్చుతో 4 ముఖ్యకేంద్రాలలో అనగా సనత్‌నగర్, విజయవాడ, విశాఖపట్టణం, కాకినాడలలో ప్రయత్నములు జరుగుతున్నట్టు వెల్లడి చేసినారు. కుటీర పరిశ్రమలు దెబ్బతిన్నాయి. కుటీర పరిశ్రమాభివృద్ధికొరకు ప్రభుత్వము ప్రయత్నిస్తున్నది గాని వారి కృషి సార్థకమయిన నిర్దిష్టమయిన ప్రణాళిక లేకపోవుటచేత నిరర్థకమయింది. ఈ కుటీర పరిశ్రమలు పల్లెప్రాంతాలలో సమూలముగా నాశనము అయిపోయినవి. వాటి అభివృద్ధికి తిరిగి పల్లెలలో నూతన వికాసము కలిగేటట్లు చేయవలసి ఉంటుంది. ఉపన్యాసముల ద్వారా యీ అభివృద్ధి జరుగదు. ఈ కుటీర గృహ పరిశ్రమలు అభివృద్ధిచెంది దినదిన ప్రవర్ధమానము చెందాలంటే ప్రజలలో నూతన ఉత్సాహాన్ని రేకెత్తించి వారికి తగు సాంకేతిక ఆర్థిక సహాయములను చేయు

వలసి ఉంటుంది. గృహ పరిశ్రమలలో ముఖ్యమయిన పరిశ్రమ చేనేత పరిశ్రమ. ఆంధ్రప్రదేశ్ మొత్తముమీద 25 లక్షల మంది యీ పరిశ్రమమీద జీవనోపాధి చేయుచున్నారు. కాని నూలు రంగుల, రసాయనిక వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుకొనిపోయినవి. మామూలుగా గుడ్డల మిల్లులలో కార్మికుల యిబ్బందులను తొలగించి, తగాదాలను పరిష్కరించేందుకు మిల్లుల యజమానులు కేంద్ర ప్రభుత్వముపై ఒత్తిడిచేస్తే, మిల్లులలో తయారైన గుడ్డలపై Excise duty తగ్గింపు చేయడమువల్ల అది చేనేత పరిశ్రమకు గొడ్డలి పెట్టు అయింది. ఈ విషయమును యోచన చేయకుండా యేదో cess నిధి అని 1 రూపాయికి 0-2-0 తగ్గింపు చేస్తే అది కేవలము పోతపాలు మాదిరిగానే ఉంటుంది. అది చేనేత పరిశ్రమను అభివృద్ధి చేయదు. మన రాష్ట్ర పరిశ్రమలు మంత్రి, ముఖ్యమంత్రిగార్లు యీ ధరల పెరుగుదలవలన జరిగిన తీవ్ర పరిస్థితులవల్ల చేనేత పారిశ్రామికులకు పనిపాట్లు లేకుండా వారి స్థితిగతులు చాలా అధ్వాన్నముగా తయారైనవన్న సంగతిని గమనించి కేంద్ర ప్రభుత్వమునకు గట్టిగా నచ్చజెప్పి యీ ధరలను అదుపులో పెట్టించేందుకు తగిన చర్యలు వెంటనే తీసుకొంటారని ఆశిస్తున్నాను.

ఆహార ధాన్యాల ధరలు విపరీతముగా పెరిగిపోవుచున్నవి. ఆహార ధాన్యముల ధరలను అదుపులో పెట్టి ప్రభుత్వము కూలీలకు, పేదప్రజలకు కొనుక్కొనే పరిస్థితులు కలుగజేయాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను. మొత్తముమీద గవర్నరుగారి ప్రసంగము చాల మెచ్చుకోదగినదిగా వుంది. ఏ పని అయినా మనం అనుకొన్నప్పుడే అగుట కష్టము, కాని కొంత ప్రయత్నముచేసి సాధించడానికి వీలుంటుంది. శ్రీ సంజీవరెడ్డిగారి మంత్రివర్గము ఈనాడు రాష్ట్ర పురోభివృద్ధికి చేస్తున్న కృషి ప్రశంసనీయమైనది. అన్ని రంగాలలోను చేయదగిన పనులు చేయుచున్నారు. భూమి గరిష్ఠ కమతాల నిర్ణయము, మోటారు జాతీయకరణ, గ్రంథాల జాతీయకరణ మొదలైనవి చేసి, రాష్ట్ర పురోభివృద్ధికి మరెన్నో కార్యక్రమములు చేసి కృషి సల్పుచున్నారు. నవ సమాజ నిర్మాణానికి దోహదము కలిగించే ప్రయత్నాలు మన రాష్ట్ర ప్రభుత్వము చేస్తుందని విశ్వసిస్తూ విరమిస్తున్నాను.

* శ్రీ జి. సూర్యనారాయణ : (గజపతినగరం - రిజర్వుడ్) : అధ్యక్షా! గవర్నరుగారు తమ ప్రసంగములో ప్రజలకు కావలసిన సౌకర్యములను గురించి వివరముగా చెప్పనందుకు నేను పూర్తిగా బలపరచలేకపోతున్నాను. ఇక పోతే విశాఖపట్టణం జిల్లాలో ఇంత వరకు కూడ irrigation schemes గురించి ప్రస్తావించకపోవడం చాల విచారకరమైన విషయము. ఈనాడు ఆ జిల్లా పరిస్థితి చాల అధ్వాన్నముగా వుంది. గత బడ్జెటు సమావేశములో ఈ జిల్లా విషయము గురించి తీవ్రముగా చెప్పితిమి. ఈ జిల్లాలో కూడ irrigation schemes లేక

పోలేదు. ప్రభుత్వము ఎందుకు ఈ జిల్లాను అభివృద్ధి చేయకుండా వుంచితిరో నాకు అర్థము కావడములేదు. ఈ జిల్లాలో నందికొండ ప్రాజెక్టు ముఖ్యమైనది. దీనివలన 4 తాలూకాలకు నీరు సరఫరా అయ్యే అవకాశము వుంది. కొన్ని వేల ఎకరాలు పంట పండడానికి అవకాశము వున్నది. ఈ ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో పదే పదే ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తూనే వున్నాము. కాని ప్రభుత్వము ఈ మాటలు పెడచెవిన పెడుతున్నది. దీనికి కారణమేమిటో నాకు అర్థము కాకుండా వున్నది. చంపావతి నదికి ఆంధ్ర, జగన్నాథపురములవద్ద dam కట్టితే సుమారు 2 తాలూకాలలోని 25 వేల ఎకరాలు పంట పండించుకొనడానికి అవకాశములు ఏర్పడతవి. వీటిని ప్రభుత్వము దృష్టియందు వుంచుకొనుటలేదు. ఇంకా అనేక minor irrigation schemes ఉన్నవి. ఎన్నిసార్లు ప్రభుత్వమునకు చెప్పినను take up చేయనందుకు చాల విచారకరమైన విషయము. ఈ జిల్లాలోని irrigation projects ను నిర్మించుటకు సుమారు 2 కోట్ల రూపాయలు estimate వేశారు. ఇది జరిగి అప్పుడే 2, 3 సంవత్సరాలు అయినది. ఇంతవరకు వీటిని అమలు చేయకపోవడాన్ని చూస్తే ప్రభుత్వము వీటిని వెనుకకు ఉంచుటకు ఆలోచిస్తున్నదని తోచుచున్నది. రాష్ట్రములో ధరలు అధికముగా పెరిగిపోతున్నవి. ఈ పెరుగుదలవల్ల సామాన్య ప్రజానీకానికి చాల కష్టమగుచున్నది. వారి జీవితావసరాలకి కావలసిన వస్తువులు కొనుక్కొనలేకపోతున్నారు. వృత్తులు ఏమైనా చేసుకొనదమా అంటే అవి కూడ ఏమీ మన రాష్ట్రములో లేవు. వ్యవసాయ కూలీలు గ్రామాలలో ధాన్యపు ధరల పెరుగుదలవల్ల కొనుక్కొనలేని పరిస్థితులలో ఉన్నారు. ఈ విషయము బడ్జెటు సమావేశములో ప్రభుత్వము దృష్టికి తీసుకొనివచ్చితిమి. ఈ విషయము కూడ గవర్నరుగారి ప్రసంగములో ప్రస్తావించకపోవడము చాల విచారకర విషయము. నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరిగిపోతున్నది. నిరుద్యోగ సమస్యను నిర్మూలించుటకు అనేక ప్రయత్నములు చేస్తున్నామని ప్రభుత్వము చెప్పడము జరుగుచున్నది. కాని వారు చేస్తున్న పనులవల్ల ఈ సమస్య పోతుందనే భావము కనబడడములేదు. విజయనగరంలో రిక్షాకు ఇద్దరు ఎక్కకూడదని పోలీసు అధికారులు ప్రకటించారు. దానినిబట్టి చూస్తే అన్ని పట్టణాలలోను ఇద్దరు మనుష్యులు వెళ్లడానికి objection ఉండాలి. ఈ రెండు జిల్లాలలోని రిక్షాలు లాగువారిని పోలీసులు అనేక బాధలు పెట్టుచున్నారు. ఇద్దరు ఒక రిక్షాలో పోకూడదని రాష్ట్రము మొత్తముమీద చేస్తే బాగుంటుంది. కాని ఈ రెండు జిల్లాలలోనే చేయడము వాంఛనీయము కాదు. ఇది పోలీసు అధికారుల order అయి ఉంటుందా లేక గవర్నమెంటు order అయివుంటుందా అని అడుగుతున్నాను. భార్యాభర్తలు ప్రయాణము చేయవలెననుకోండి. ఇద్దరు ఒక రిక్షాలో వెళ్ళుటకు వీలులేదు. ముందు ఒక రిక్షాలో భార్య వెళ్ళాలి. తరువాత వెనుక ఇంకొక రిక్షాలో భర్త వెళ్ళాలి. ఇది అసౌకర్యముగా ఉంది. ఈ విషయము ప్రభుత్వము యొక్క దృష్టికి తీసుకొని వస్తున్నాము. పోలీసు అధికారులకు ఉత్తర్వులు పంపించి

ఇద్దరు ఒకరిక్షాలో వెళ్ళ అవకాశములు కల్పించాలని కోరుచున్నాను. సముద్ర ప్రాంతీయ ప్రజలు పడుచున్న కష్టములు ప్రభుత్వము ఇంతవరకు గుర్తించలేదు. అనేకసార్లు వారి దృష్టికి తీసుకొనివచ్చితిమి. ఆ ప్రాంతమునకు ఒక మంత్రి అయినా పోయి అక్కడివారి కష్టసుఖాలను విచారించకపోవడము చాల శోచనీయమైన విషయము. వారు నివసించుటకు సరియైన ఇండ్లు లేవు. త్రాగుటకు ఏ గ్రామములోను శుభ్రమైన మంచినీరు లేదు. చేపలు పట్టుకొనుట, వాటిని అమ్ముకొని తిను వస్తువులను కొనుట వారి పరిస్థితిగా ఉంది. నేను భీమునిపట్నం తాలూకాలోని 20 గ్రామాల వరకు పర్యటించితిని. చాల హీనమైన స్థితిలో ఉన్నారు. వారు మనుష్యులుగానే పరిగణింపబడుతారా అన్న అనుమానము కలుగుచున్నది. చదువుకొనుటకు విద్యా సౌకర్యములు లేవు. సముద్రములోని ఉప్పునీటిలో చేపలు పట్టి, స్నానము చేయడానికి మంచినీరు లేదు. ఈ సమస్యలను పరిష్కరించడానికి అక్కడి కలెక్టరుకు తాకీదులు పంపించి సౌకర్యములు కలుగచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

హరిజనుల స్థితి నానాటికి తీసికట్టుగా ఉన్నది. హరిజనులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పడమే కాని ఇంతవరకు తగిన చర్యలు తీసికోలేదు. స్వాతంత్ర్యం వచ్చిన లగాయతు యింతవరకు విశాఖపట్టణంలోని 8, 9 గ్రామాలలో హరిజనులకు ఇండ్ల స్థలాలు తాకీదులు పంపారే కాని ఎవ్వరికి వాస్తవంగా స్థలాలు యిచ్చినట్లు కనబడ్డంలేదు. సామాన్య ప్రజానీకం తిండికి, బట్టకు కటకటలాడుతున్నారు. పేద ప్రజల కష్టాలను తొలగించడానికి యీ ప్రభుత్వం ఏమాత్రం ప్రయత్నం చేయడంలేదు.

మా విజయనగరం మునిసిపాలిటీలో రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నది. మంత్రులు పర్యటనకు వచ్చినప్పుడు కొద్ది రోడ్లను మరమ్మత్తు చేస్తే చేసి ఉండవచ్చునేమో. కాని మిగతావన్నీ పాడైపోయి వున్నాయి. గ్రామ ప్రాంతాలలోని ప్రజలు ఎన్నో యిబ్బందులకు గురవుతున్నారు. ప్రజల కష్టసుఖాలు తెలిసికొని వారి ఇబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం కృషి చేయవలెనని విజ్ఞప్తి చేస్తూ నేను శెలవు తీసుకుంటున్నాను.

* *DR. B. V. L. NARAYANA*: (Ongole–General) : Mr Speaker Sir, I am very glad to note from the Governor's speech that the Government is making and trying to make good progress to improve the conditions in the field of medicine and public health I must say that I am strongly opposed to the measures and the attitude that the Government is adopting at present to solve these problems Medical Science is not a science which can be taught to the students by anybody by opening merely colleges at different places to fulfil the wishes or to satisfy some group of people at certain places. We should not think in

terms of Telengana, or Circars or Ceded Districts. What is required mainly is for the students to learn the material. By 'material' I do not mean the equipment or beds or clothes in the hospital but the material side of the medical science. Take for instance the number of out-patients that are visiting the hospitals We have recently opened a Medical College at Kurnool What is the number of out-patients that art attending? It is very poor when compared with the other hospitals that are attached to the Colleges. What is required for the students is, they must come into contact with the various cases and get personal experience and get themselves drilled in these matters and thus become good trained doctors. In this respect, I must tell you that there is nothing wrong in opening one or two Medical Colleges at one place, to give good training to the students. If Colleges are started with the attitude of satisfying different groups, I am ceratin we are destroying the object with which we are starting colleges. We are starting colleges to improve the standard of the medical people By starting colleges at different places we are destroying the medical standards. Medical standard is already deteriorating. We know that there are many complaints that we have no sufficient teaching personnel so far as medicine is concerned. It is a known fact to every one that we are trying to promote the junior doctors who have been sufficiently qualified. But qualification is not the only thing that is required for the medical profession. It is the experience that is required. I am sure that our people will make it a point at least, that when we are not having sufficient experienced people, to take people from the other States and from the other Universities which course will be helpful any day. We have seen recently that the World Health Organisation was sending Units of Doctors for demonstration at several places. We are wasting lots of money by sending individuals to foreign countries to get experience. Instead of that, we could invite certain units of doctors either in surgery or in medicine and request them to stay in our State for a few years or until we get experienced doctors and pay them substantially. This can be resorted to until we get sufficient experienced personnel.

I would like to point out another factor viz., that we have been complaining that sufficient number of doctors are not coming forward to serve in the rural areas, but we have not thought over the matter, we have not probed into the matter to find the reason for that. The fundamental mistake we are committing is to give the selection of doctors to the Service Commission. We just select them and the man wha has got more pull gets the posting to the place of his choice and the man who has no influence gets a bad place. I would like to

suggest that the selection must be made not in general They must be called departmentally. 'People who are interested to serve in the department or people who want to study surgery may be interviewed I know of cases where people did not like to work as medical men They would very much like to go cut as surgeons They always try to get out of the department whenever they get disgusted or whenever they do not get a place of their choice.

Frequent transfers from one department to another is another draw-back so far as the medical profession is concerned. There are cases where a doctor working in a hospital was transferred to work as a sub-assistant surgeon For instance take the case of a doctor who is a blood specialist. Suddenly he is transferred to another department. He will be completely at a loss to know what to do Under such circumstances people resign their jobs and get away. Efficient people are being over-looked by mere influences. Then, we have not considered the point why these people are not going to the rural areas. In this connection it is better we see what the other States are doing. They have given a sort of encouragement. The Madras Government has given a special pay of Rs 100/- per month for each medical officer who serves in rural areas. Here, we have not thought of it at all. We are simply satisfied with saying that doctors are not coming forward to serve in the rural areas.

To-day we do not know what is exactly happening in the hospitals They merely give aqua distillator. It is nothing but water If we look at the budget provision for hospitals, it is enormous. There are certain hospitals where they are spending Rs 3 or Rs. 4 a day for the patients. If the entire expenditure for the hospital is divided, it does not amount to more than Rs. 3 or Rs. 4. In Ongole there are 25,000 out-patients per year. The money spent for the whole year on medicine alone is Rs. 2,500. That means they are treating about 12 people for one rupee. Really a doctor cannot do any thing except distributing distilled water.

....

Another point is that there is a circular requesting medical practitioners to render services temporarily for Government. There is a point in that. No medical practitioner, who has established practice, can leave his practice and come down to the service temporarily for a certain time. There is no point in asking them to join service temporarily. If at all the Go-

vernment wants their services, they should be asked to take charge of hospitals and certainly they will be willing to do it Personally, I am sure they can be relieved Then only I am sure we will be able to get rid of this crisis And I am sure the Government and the people will take note of this point and do the needful.

Thank you.

శ్రీ పి. కోదండరామయ్య (పోలవరం): అధ్యక్షా! గవర్నరుగారి ఉపన్యాసానికి యిచ్చిన అభినందన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. ఈ దేశానికి ఎప్పుడో నిర్వచించిన యీ రాజ్యాంగ ప్రణాళికలో కొద్దిమార్పులు అవసరమని నేను భావిస్తున్నాను. ఈ రాజ్యాంగంలో మన Provincial Autonomy ని ప్రస్తుతం అపుదలచేస్తే దేశానికి చాలా శ్రేయస్కరమని, దానివల్ల చాలా డబ్బు మిగిలి మన ప్రణాళికలకు కావలసిన డబ్బు యితరత్రా తెచ్చుకోనవసరం లేకుండా, చేకూరుతుందని భావిస్తున్నాను. ముఖ్యంగా ఆహారోత్పత్తి వరద నివారణ విషయాల గురించి మా ప్రాంతానికి సంబంధించినంతవరకు చెబుతాను. మనకు గోదావరినది చాలా ముఖ్యమయినది. ఎక్కువ భాగం గోదావరి ఉదకం వృథాగా సముద్రంలోకి పోతోంది. దానిని సద్వినియోగం చేయుటకు ప్రయత్నించాలి. సంవత్సరంలో నాలుగుమాసాలు వరదలువచ్చి వందలకొద్దీ మైళ్ళ దూరములో గోదావరికి ఉభయపార్శ్వాలఉన్న గ్రామాలు అన్నిటికి ప్రమాదం సంభవిస్తోంది. అక్కడి ప్రజలు వరదల భయంతో, భీతితో ప్రాణాలు చేతులలో పెట్టుకొని, ఆస్తులకు ఏమి ప్రమాదం జరుగుతుందోనని భీతితో ఉంటున్నారు. అందువల్ల గోదావరినదికి ఇచ్ఛాపురువద్ద ఆనకట్ట, తరువాత పోలవరం బ్యారేజి కట్టడం చాలా అవసరమైయున్నది. ఎప్పుడో మద్రాసుకు నీరుపోయే దానికోసం, దీనిని ఉంచివేయడం సబబు కాదని, వెంటనే ఆ స్కీములు తీసుకోవలెనని, అవసరమైతే ప్రత్యేకించి ఋణము ఏర్పాటుచేసినాకూడ తప్పకుండా వస్తుందని నేను మనవి చేయుచున్నాను. గోదావరినదికి పోలవరంపైన embankment లేదు. క్రింద వారికి ఉభయపార్శ్వాల embankment ఉన్నది. అందువల్ల పైనఉన్న గిరిజన గ్రామాలకు వరదలనుంచి ఏమీ రక్షణకు అవకాశంలేదు. వారు నివసించే గ్రామాలుమాత్రం ఎత్తుగా ఉంటాయి. చుట్టూ పల్లం అవటంవలన నీరు నిలుస్తుంది. వరదలువస్తే అక్కడివారికి ఎక్కడికీ పారిపోవటానికైనా వీల్లేదు. ఈ వరద నివారణ గురించి నిరుటి సంవత్సరం ప్రభుత్వం అనంతరామన్‌గారిని అక్కడకు పంపారు. వారు ఏమి సూచనలుచేశారో తెలియదు. వారికి నేను కొన్ని విషయాలు చెప్పాను. హరిజన గ్రామాలు - రెండు మూడింటికి కలిసి ఒక పడవను

అక్కడ వరదనీరు తగ్గేటంతవరకు పెట్టాలని చెప్పాను. అక్కడి ప్రజలు వారానికో, 10 రోజులకో సంతకుపోయి బియ్యం, ఉప్పు వగైరా తెచ్చుకోవాలి. వరదల కాలంలో వారి సదుపాయం నిమిత్తం అక్కడి కర్ణం, మునసబుల. ఎవరివద్దనైనా సరే బస్తాబియ్యం, ఉప్పు తదితర వస్తువులు ఏర్పాటుచేసి, సహాయం చేయాలని నేను మనవిచేశాను. ఆ విషయమై ప్రభుత్వం ఏమి ఆలోచిస్తోందో, ఏమి ఏర్పాట్లు చేస్తోందో తెలియదు. దానిని గురించి నిన్న విరామతీర్మానం వస్తే అవసరం లేదనుకొన్నారుగాని ప్రభుత్వం అక్కడి ప్రజలకు వరదల కాలంలో తగు సహాయం చేయవలెనని కోరుతున్నాను. వరదల సమయంలో గోదావరి నిండుగా ఉన్నప్పుడు మంత్రులుపోయి చూడాలంటే ఆకాశంనుంచి విమానంలోపోయి చూడవలసినదేగాని, పోలవరందాటి స్టీమరుగోగాని, పడవలోగానిపోయి చూచుటకు వీలు పడదు. ఎప్పుడో వరదలు వచ్చినప్పుడుగాక ముందుగానే తగు రక్షణ ఏర్పాట్లు చేయాలనీ, ముఖ్యంగా గవర్నరుగారు తదితర మంత్రులు ఒకసారివచ్చి ఆ ప్రదేశాలు చూడాలని నేను కోరుతున్నాను. ముఖ్యంగా నా నియోజకవర్గంలో గిరిజనులు నివసించే ప్రదేశాలలో పునాసపంటలు పోయాయి. నిరుటి సంవత్సరం కరణాల రిపోర్టుచూస్తే రెవిన్యూ మంత్రిగారికి తెలుస్తుంది. ఈ సంవత్సరం కూడ పునాసపంటలు—గంటి, చోడి వగైరా పంటలు పోయాయి. నువ్వు కొద్దిగా అంటినా గొంగళీపురుగు తినేసింది. అందువల్ల అక్కడి ప్రజలకు ఏ విధంగానూ డబ్బువచ్చే మార్గం లేకుండా ఉన్నది. నేను ముఖ్యంగా ప్రభుత్వాన్ని కోరేది, ఆ గిరిజన ప్రజలకు కనీసం చిన్నచిన్న సదుపాయాలైనా చేయాలి. కట్టెమోపులు, నెత్తిమోపులు తెచ్చుకొని అమ్ముకోవటానికి అనుమతించాలి. దానివల్ల గవర్నమెంటుకు ఏమీ నష్టం ఉండదు. కానీయో,. అర్ధణానో పుచ్చుకుంటే పుచ్చుకోండి. ఉదారంగాయిస్తే యింకా సంతోషం. ప్రభుత్వమేమీ అందుకు డబ్బు ఖర్చుపెట్ట నక్కరలేదు. వారి పరిస్థితులు విచారించి, చిన్నచిన్న సదుపాయములు కలిగించవలెనని కోరుతున్నాను. వాళ్ళను బాధలుపెట్టి, ఆ కష్టసమయం దాటిన తరువాత ఏమీ చేసినందువల్ల లాభంలేదు. ముఖ్యమంత్రిగారుకూడ వెనుక ఒక మాటు వచ్చారు. ఇప్పుడుకూడా రాము అని అనరు. ఆ ప్రాంతంఅంతా పర్యటించ నక్కరలేదు. పుట్టాయుగూడెం సెంటరుకువస్తే చాలు. అక్కడికి వారి నందరినీ రప్పించే ఏర్పాటుచేస్తాము. వారు తాటిపండ్లు తిని, అడవిదుంపలు, ఆకు అలము తిని కాలక్షేపం చేస్తున్నారు. అక్కడి బ్లాక్ డెవలప్ మెంట్ వారికి, Village Level Workers కు ఆ పని వప్పగించండి. ప్రత్యేకంగా గిరిజనుల సహాయానికి రు. 500/—లో ఎంతో ఆ బ్లాక్ డెవలప్ మెంటువారికి యిచ్చి ఆ ప్రజలకు ఉప్పు, బియ్యం అందించే ఏర్పాటుచేస్తే బాగుంటుంది. తక్కావీలోన్సు యిచ్చే ఏర్పాటుకూడా చేయాలి. వారికి కోఆపరేటివ్ సొసైటీలుకూడ స్థాపించాలి. కాని సభ్యత్వానికి డబ్బుకట్టుకొనే స్థితిలో లేరు. వారికి అన్నింటికి exemption యిస్తున్నప్పుడు, సభ్యత్వంకొరకు డబ్బుకట్టడానికి మాత్రం

ఏందుకు exemption యివ్వకూడదు? ఆ విధంగా పెద్దధనం కట్టనవసరం లేకుండా ఏర్పాట్లుచేసి, వరుసల కాలంలో ప్రత్యేక సదుపాయాలు కలుగజేసి వారిని కాపాడవలసినదని నేను సవినయంగా ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. వెంకటరెడ్డి (మిర్యాల్‌గూడా): అధ్యక్షా! గవర్నరుగారు వారి ఉపన్యాసంలో దేశక్షేమం కొరకు కొన్ని ముఖ్యమయిన విషయాలు వివరించారు. అందులో మేము చూచింది ఏమంటే. ప్రణాళికలవల్లనే దేశం బాగుపడుతుందని. నేను దాని విషయం చెప్పదలచాను. ఈ ప్రణాళిక మొదలయి 5 వ సంవత్సరం జరుగుతోంది. కాని దీనిలో లోపాలేగాని, క్షేమాలు కనపడడం లేదు. ఈ Development administration ఓ Development Offices తోనే కాకుండా అన్ని డిపార్టుమెంట్లతోనూ సంబంధం ఉన్న ఆఫీసు. అనగా ప్రతి డిపార్టుమెంటునుంచి ఒక ఆఫీసరు Extension Officer గా వస్తారు. ఆ ఆఫీసరు ఈ Development Officer క్రింద ఏదో స్నేహితుని మాదిరిగా ఉంటాడుగాని అతని దగ్గర పనిచేస్తున్నట్లుగా ఉండడు. ఈ Extension Officers కు వారి Parent Departments లో చాలా hold ఉంటుంది. అది ఈ Extension Department యొక్క co-operation లో ఉన్న లోపము. ఆ లోపమే కాకుండా పని జరిగేటప్పుడు అన్ని పద్దులు పెట్టారు. రోడ్లు, స్కూళ్ళు, ఆటలు, పాటలు, ఇరిగేషను మొదలయినవి ప్రారంభించారు. వాటికి గాను డబ్బు కేటాయించబడింది. కాని ఈ Extension Officers కు B. D. O. లకు సరిగా training లేనందువల్ల వారిపని పరాళకంగా మారిపోయింది. ఒకదానికి small savings కొరకు బ్రహ్మాండమయిన డబ్బు తీసుకుంటున్నారు. Development కొరకు కావలసినంత డబ్బు సిద్ధిస్తుందని ప్రజలు అనుకొంటున్నారు. దాని ఫలం ఏమంటే waste పోతుందని చిన్నపిల్లవాడు దగ్గరనుంచి అనుకొంటున్నారు. ఇది ఈ శాసనసభద్వారా ఎందరో సభ్యులు ప్రతిసమావేశంలోనూ చెబుతున్నారు. Development works సరిగా నడవడంలేదని డబ్బు waste పోతోందని చెబుతున్నారు. ఇటువంటి వాటికి డబ్బు కేటాయించకూడదని పదేపదే చెప్పినప్పటికీ ప్రభుత్వం కేటాయించిన వారికి అప్పచెప్పుతుంది. ఒక example చెబుతాను. మిరియాలగూడెం తాలూకాలో Development నూతనంగా మొదలయింది, మిరియాలగూడెం ఏమియూ Backward area. ఆ కాలంలో అక్కడ ఒక B. D. O. ను వేశారు. వారు కొన్ని ఊళ్ళకు కొంతడబ్బు ఖర్చుపెట్టారు. హరిజనుల ఇళ్ళ స్థలములకొరకు యదార్థంగా డబ్బు ఖర్చు అయింది. అక్కడ ఇళ్లు కట్టలేదు. కాని రిపోర్టుపట్టుకు ఇళ్ళుకట్టినట్లు వచ్చింది. ఇప్పుడు instalments మీద ఆ డబ్బు వసూలు చేయాలనుకుంటున్నారు. ఆ హరిజనులు మాకు ఇళ్ళు కేటాయించారా, ఎక్కడ కేటాయించారని మొత్తుకుంటున్నారు. చాలా గోలలేచే ట్టు ఉందని దానిని ఇంక వసూలు చేయడం మానివేయాలని భావిస్తున్నారు.

చిన్నవిషయానికి ఒక department ఉండడం దానికి డబ్బు కేటాయించడం హరిజనులకు ఇళ్ళు కట్టమనడం, తరువాత డబ్బు కట్టమనడం ఎంత న్యాయమో విచారించాలని మనవి చేస్తున్నాను.

ఈ department officers లో అనేక లోపాలు ఉన్నాయి. వారు దేవతలు ఏమీ కారు. ఒక ఆయనకు పని చూచే శక్తి ఉంటుంది. ఒక ఆయనకు ఉండదు. ఒకాయన రెండేళ్ళు ఊరకనే కూర్చుని ఏమీ పని చేయకుండా పోతాడు. ఒకాయన ఊరికే తిరిగిపోతాడు. ఆఖరున వచ్చినాయన నేను జనవరిలో వచ్చాను, మార్చితో సంవత్సరం అయిపోతుంది, ఆరు లక్షల రూపాయలు ఖర్చు చేయకపోతే నన్ను మంచి ఆఫీసరు అనరు అని ఒక నిర్ణయం తీసుకుంటారు. అక్కడ ఉన్న B. D. O. గారు డిసెంబరు ఆఖరు రోజులలో వస్తారు. మార్చి ఆఖరులోపల ఆ డబ్బు ఖర్చు పెట్టాలని 6, 7 లక్షల రూపాయలు గాలికి ఎగరకొడతాడు. వివరాలు చెబుతాను. ఇన్ని వందల రూపాయలు తక్కావీలు ఇవ్వాలని ఉంటుంది. అప్పుడు ఏమి చేస్తాడంటే వెంటనే ఊళ్ళవెంబడి వెళ్ళి మీకు తక్కావీలు ఇస్తాము, మీకు తక్కావీలు ఇస్తాము అని చెప్పడం, బావులు త్రవ్వినా, త్రవ్వకపోయినా, వారికి అవసరం ఉన్నా, లేకపోయినా తక్కావీలకు అప్లికేషనులు తీసుకొని ఒక నెల లోపల వారు ఆ రెండు లక్షల రూపాయల తక్కావీలు ఇస్తారు. యథార్థంగా 300 బావులను మంజూరు చేసినా 4, 5 బావులు కూడా త్రవ్వినట్లు నాకు తోచదు.

తరువాత ఇంజన్ల వ్యవహారం, ఎక్కడ చూచినా advances ఇస్తున్నారు. ఈ advances తీసుకుని వెళ్ళిపోతే వారికి బలంలేక వారిని ఏమీ చేయలేక పోయారు. ఆ advances తిరిగి వసూలు చేయలేకపోయారు. 1958వ సంవత్సరంలో ప్రభుత్వం 'No advances shall be given' అని నోటీసు ఇచ్చింది. ఎందువల్లనంటే ఈ మూడు నెలల లోపల డబ్బు ఖర్చుపెట్టి పేరు సంపాదించాలని అట్లా చేశారు.

ఈ ఉపన్యాసంలో Public Health గురించి ఒక కోటి రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. కాని మిరియాలగూడెం, హుజూర్‌నగర్, నల్లగొండ తాలూకాలలో ఇప్పటివరకు మూడు నెలల లోపల 80 గ్రామాల్లో కలరా వ్యాధి వ్యాపించింది. ఆ వ్యాధి ఎంత తీవ్రంగా వ్యాపించిందంటే ఈవేళ ఒక ఊళ్ళో కలరా తగిలితే తెల్లవారేటప్పటికి చుట్టుప్రక్కల మూడు ఊళ్ళకు వ్యాపించేది. మేము పదేపదే Directors కు Telegrams ఇస్తూనే ఉండినా ఎవరూ రారు. ఆ పని Local Inspector చూచుకుంటాడని అంటారు. Local Inspector ఏమంటాడంటే ఊళ్ళకు వెళ్ళి Vaccination చేయడానికి Van లేదంటాడు. B. D. O. ఏమో నాకు సంబంధం లేదంటాడు. ఇక Small Savings వసూలుకు

Dy. Collectors, Tahsildars ఏమంటారంటే "That is not our duty" అంటారు. వారి duty ఏమో మాకు అర్థం కాదు. పెద్దపెద్ద షాహుకార్లు తమ shops మూసివేసి వెళ్ళిపోవడం జరిగింది. హరిజనులు డబ్బు తీసుకొని మందులు కొనుక్కోవాలంటే shops బంద్ ఉన్నవి. హరిజనులు ఒకచోట shop తాళం బద్దలుకొట్టారు. వారిమీద వెంటనే డకాయిటీ కేసు పెట్టారు. ఈ కలరావల్ల 210 మంది మిరియాలగూడెంలో చచ్చిపోయారు. మిరియాలగూడెం, హుజూర్ నగర్, నల్లగొండ borders లో ఇంచుమించు 150 మందికి పైన చచ్చిపోయారు. 90 మంది ఇక్కడా, అక్కడా చచ్చిపోయారు కమ్యూనిస్టులను అరెస్టు చేయడం, military action కొరకు ఎక్కడెక్కడ జిల్లాలనుంచో పోలీసులను పంపిస్తారే! అదే విధంగా జిల్లా అధికారులు అందరూ కలసి ఈ కలరా subside చేయడానికి Public Health Department నుంచి అయినా, వేరే Districts నుంచి ఎవరినయినా పిలువకూడదా? అది వారి duty కాదట. అయితే ప్రజల దగ్గర డబ్బు వసూలుచేసే duty వారిది. ప్రజల దగ్గరకు ఎవరినయినా పంపాలంటే ఆ డ్యూటీ వారిది కాదా? ఇటువంటివి తగదని నా మనవి.

రెండవ విషయం:—Nationl Development సిరిసిల్లలో, మిరియాల గూడెంలో ఉన్న చిన్న సంగతులు చెప్పక తప్పదు. Post intensive అని ఉంది. Development scheme లోపల అది సంపూర్ణంగా స్వర్గం అయిపోయింది. అంటేదానికి ఏమీ పనిలేదనిఅర్థం. కట్టబడినస్కూళ్ళమీద కప్పులులేవు. ఎన్ని బావులు త్రవ్వబడ్డయో వాటికి రాళ్ళు లేవు. ఎన్ని రోడ్లు ఏర్పడ్డయో వాటికి రోలర్లు లేవు. Dams లేవు. ఈ విధంగా ఉండే స్థితికి వచ్చింది. జిల్లా అధికార్లు, స్థానికా ధికారులు ఏదో విధంగా వాటిని సంపూర్తి చేయడానికి సహాయం చేయరు. సహాయానికి మేము పోతే public are not co-opereting అని అంటారు. ఒక మాట మిట్టుకు ఉంది. Public అంటే అడిగే వాడిదే లోపం వెనక్కు చూస్తే వాడికి ఏమీ దిక్కు ఉండదు. అది వదలిపెట్టారేమంటే ఏమి చేయాలి, మీ దగ్గరనుంచి Contri bution వచ్చుట లేదు. వెనుక చూస్తే ప్రజలు బీదలు, ముందర చూస్తే ప్రభుత్వం ఆ మాట అంటుంది. వారికి ఏమీ interest లేదు.

ఇక B. D. O. గారికి ఉన్న అధికారాలు చెబుతాను. తన ఇష్టం ఉంటే Contribution తీసుకుంటాడు. లేకపోతే లేదు. Tahsildar కు ఉన్న అధికార మేమంటే, ఇష్టమున్న ఊరికి వెడతాడు. లేకపోతే లేదు. ఈ విధంగా వారు ప్రవర్తిస్తూ, మిరియాలగూడెంలో కొన్ని స్కీములకు Contribution తీసుకున్నారు. కొన్నింటికి తీసుకోలేదు. ఇవి వారి లోపాలు. ఇక ప్రభుత్వ లోపాలు చెబుతాను. B. D. O. గారికి ఏమయినా వ్రాసుకున్నట్లయితే అది వారికి సంబంధం లేదం టారు. ఒక రోలరు కొరకు నేను Minister గారి వద్దకు పోయాను. వారు నాకు

ఒక letter ఇచ్చారు. ఆ letter నేను Concerned Superintendent గారికి ఇస్తే వారు మార్కేటుపల్లి వద్ద ఒక పాతది ఉంది, దానిని బాగుచేసి తీసుకుని వెళ్లమన్నారు. అక్కడకు పోయి అడిగితే Coal and lubrication material మీరే తెచ్చుకోండి" అన్నారు. అదేమో నాకు అర్థంకాక ఒక్క కిరాయి మాత్రమే నేను ఇవ్వగలను కాని ఇవి అన్ని పెట్టలేనంటే వారు మళ్లీ అదే జవాబు ఇచ్చారు. కావలిస్తే అదే తీసుకుని వెళ్లమన్నారు. ఒక Department నుంచి ఒక Departmentకు తిరగలేక ఆయాసంవచ్చి ఈ Co-operative Departmentతో లాభం లేదు. ఈ Contributionలో అవస్థపడాలి అని నేను కూడా దానిని వదులుకున్నాను. అయితే ఇప్పుడు చెప్పేదేమంటే ఒక department కు ఒక department కు Co-operation అవసరం. కలరా గురించే గాని, development గురించే గాని, ఒక department నుంచి ఒక department కు సహాయం చేయకుండా నిర్లక్ష్యంగా చూచే విధానం ప్రభుత్వానికి తెలిసికూడా ఊరుకున్నది.

ఇప్పుడు ఈ కలరా నిరోధం గురించి adjournment motion పెట్టాలని అనుకున్నాను. నిన్న నేను Chief Minister గారి వద్దకు వెడితే Public Health Director తో చెప్పి త్వరలో ఏదో చేస్తామన్నారు. అందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. Chief Minister గారికి, concerned Minister గారికి ఇప్పుడు కూడ మనవి చేసేది ఏమంటే, అన్ని districts లో ఉన్న Public Health వారు vans, మందులు, ఇంకా ఏమి అవసరమో తీసుకుని నల్లగొండ, మిరియాలగూడెం, మహబూబునగర్ జిల్లాలకు వెళ్లకపోతే మట్టుకు కలరా అంతా వ్యాపించి చాలా నష్టం పోతుందని చెబుతూ ముగిస్తున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య : (చీరాల): అధ్యక్షా! గవర్నరుగారు ప్రసంగము చేసినందుకు అభినందిస్తూ, మన కొండా లక్ష్మణ్ బాపూజీగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. అయితే గత రెండు సంవత్సరములలో ప్రభుత్వం చేస్తూ వచ్చిన అనేక కార్యక్రమములను గురించి గవర్నరుగారు చాలా వివరముగ చెప్పారు. అందుకు వారిని అభినందించవలసిందే. ముఖ్యంగా మన ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థను సంస్కరించటానికి ప్రభుత్వ మేదైనా పని చేస్తున్నదా, ఆ విషయములో ఏదైనా ప్రయత్నిస్తున్నదా, అంటే అదేమి గవర్నరుగారి ప్రసంగములో కన్పించ లేదు. మనకు స్వరాజ్యము వచ్చిన క్రొత్త రోజులలో, ఏమండీ! తెల్లవారు వెళ్ళిపోయినారు గదా! ఇకమీదటనైనా మన పరిపాలనా వ్యవస్థ పూర్వములాగానే ఉంటుందా, లేక ఏదైనా మార్పు ఉంటుందా అని అడిగితే, డాక్టరు పట్టాభిగారు "ఏవో క్రొత్త ఇంజనులు మాత్రమే వచ్చినవి, ఇంతవరకు ఉన్నవి అన్నీ పాతపెట్టెలు, ఇంజనులు వడిగా నడిస్తే పెట్టెలు అన్నీ పగిలిపోతవేమో, మొత్తముమీద అసలు పరిపాలనా వ్యవస్థకే ప్రమాదము సంభ

విస్తుందేమో" అని అన్నారు. స్వరాజ్యము వచ్చిన క్రొత్త రోజులలో చెప్పిన మాటలు అవి. స్వరాజ్యము వచ్చి యిప్పటికి చాలా కాలము గడిచిపోయింది. మనము అవతల నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మించుకుంటున్నాము, లేకపోతే ఒక ప్రాజెక్టు తరువాత ఇంకొక ప్రాజెక్టు నిర్మించుకుంటున్నాము, ప్రభుత్వానికి ప్రజలకు ఉన్న సంబంధము ప్రభుత్వ సిబ్బంది ద్వారానే ఉండాలి అనుకున్నాము. అయితే అది ఏ విధముగ ఉండాలి అని ఆలోచిస్తే, ఏదైనా ఒక కాగితము ఇచ్చి ప్రతి ఆఫీసు వెంట పరుగెత్తితేనే దానికి సమాధానము రావడానికి అవకాశముంది తప్ప నీతికి, జాతికి కట్టుబడి కాగితము ప్రభుత్వానికి పంపిస్తే, దానిమీద రిదుగు సమాధానము రావడము అరుదుగా ఉన్నది. అయితే యీ వ్యవస్థను మార్చడానికి దానిని ప్రజలకు అందుబాటులో వుంచటానికి ప్రభుత్వం ఏ విధముగ ప్రయత్నించబోతున్నది అన్నది సూచన ప్రాయముగనైన గవర్నరుగారి ప్రసంగములో చెప్పలేదు. ఇక పోతే ప్రభుత్వోద్యోగస్థులకు సంబంధించినంత మట్టుకు చూస్తే, వారిలో చాలా అసంతృప్తిగానే ఉంటున్నది. కారణ మేమిటంటే, ఈనాడు తెలంగాణా వారికి ఏదో చాలా అన్యాయము జరుగుతున్నదని, దానిని ఆధారముగ చేసుకుని వారికి ఒకదాని వెంట మరొక సౌకర్యము కలుగజేస్తున్నారు. మన ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణము నాటికి ఒక సంవత్సరము పాటు సర్వీసు ఉన్నప్పటికినీ, తెలంగాణాలో ఉన్న ఉద్యోగులకు ఉద్యోగములు ఖాయము చేశారు. అలాంటి సౌకర్యములనే ఆంధ్ర ఉద్యోగులకు ఏదైనా కలిగించారా అంటే, ఒక సంవత్సరము సర్వీసు కాదు, బహుశ 20 సంవత్సరములుగా ఆంధ్ర గవర్నమెంటులో ఉద్యోగము చేస్తున్న వారికి యీనాటి వరకు గూడ వారి ఉద్యోగము confirm కాలేదంటే, ఆశ్చర్యపడవలసింది ఏమీ లేదు. ఈ రోజున తెలంగాణా వారికి ఏదో ప్రత్యేకంగా T. A. Rules ఉన్నవి. తెలంగాణా ఉద్యోగులకంటే, ఆంధ్ర ప్రాంతపు ఉద్యోగులకు T. A. Rules ప్రకారము అవసముగ T. A. వస్తుంది కనుక, ఆంధ్ర రూల్సును తెలంగాణా వారికి కూడ వర్తింప జేయాలని అంటున్నారు. అలాగే ఆంధ్ర ప్రాంతములో ఉన్న N. G. O.s కు, వారి బిడ్డలకు ఉచిత విద్య, వైద్య సౌకర్యాలు కలుగజేస్తున్నారంటే అట్టివి తెలంగాణా ఉద్యోగస్థులందరికీ గూడ కలుగజేయాలని కోరుతున్నారు. అలాగే తెలంగాణా ఉద్యోగస్థులకు ప్రత్యేకమైన యిబ్బందులు ఉన్నవని అంటే, వారికి Grieviances Committee అని ఒకదానిని ఏర్పాటు చేశారు. అలాంటిది ఆంధ్ర ప్రాంతపు ఉద్యోగస్థులకు ఉంటున్న కష్టనిష్ఠురాలను తెలుపుకునేందుకు ఏదైనా ఏర్పాటు చేశారా అంటే, అలాంటిదేమీ కన్పించదు. అందువల్ల మనము ఏదో తెలంగాణాను కాగలించుకోవాలని ఆలోచనతో ఇక్కడ ఆంధ్ర ఉద్యోగస్థులను అసంతృప్తికి లోనుచేసే పరిస్థితికి, లేక వారికి నష్టం కలిగించే నిర్ణయాలు చేయుడం ఏమంత మంచిది కాదేమోనని అభిప్రాయ పడుతున్నాను. కాబట్టి యీ విషయమును గురించి ప్రభుత్వము చాలా జాగ్రత్తతో ఆలోచించి నిర్ణయములు చేయవలసిందిగా నేను ప్రభుత్వానికి ముఖ్యముగ విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇక పోతే, ఒకటిన్నర కోట్ల రూపాయలు, సిబ్బంది జీతాలకొరకు కేటాయించి ఖర్చుపెట్టు చున్నట్లు గవర్నరుగారు తన ప్రసంగములో చెప్పారు. ఏదో ప్రజల నిత్య జీవితావసర వస్తువుల ధరలు విపరీతముగ పెరిగినవి, అందువల్ల అంత వరకైనా వారికి సహాయము చేయాలని అన్నారు. ఈ సహాయము కూడ ఉభయ నగరములైన హైదరాబాదు, సికింద్రాబాదు పట్టణములలో ఉంటున్న N G O.s నూరు రూపాయలలోపు జీతము తెచ్చుకునే వారికి మొదటిసారిగా ఆరు రూపాయలు allowance రూపములో పెంచారు. అటు తరువాత ఇక్కడి వారికే రెండు వందల వరకు తెచ్చుకునే N. G Os ఆరు రూపాయలు అదనముగ ఇచ్చారు. కాని యిలాంటి సౌకర్యము రాష్ట్రము మొత్తము మీద ప్రభుత్వ కార్యాలయాలలో పని చేస్తున్న N. G. O.s ఎన్నో యిబ్బందులకు గురి అవుతున్నప్పుడు, వారికి కూడ కలుగజేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదా అంటే, అదేమీ కన్పించదు. ప్రభుత్వం ఈ విషయములో మూకీభావము చూపుతున్నది. ఈ నాడు మద్రాసు రాష్ట్రములో ఒక జవానుకు ఇస్తున్న జీతము కూడ యిక్కడ యివ్వలేకుండాపోతే, ఇది చాలా అన్యాయమని అంటున్నాను. మద్రాసు రాష్ట్రములో cost of living ఏ విధముగ ఉన్నదని ఆలోచిస్తే, ఎనిమిది అణాలతో అక్కడ ఏ హోటలుకు పోయినా భోజనముచేసి రాగలుగుతున్నాడు. హైదరాబాదు, సికింద్రాబాదు పట్టణములలో ఒక రూపాయి ఖర్చుచేస్తేనేగాని, పూట భోజనముచేసి రాలేక పోతున్నాడు. రూపాయి ఇస్తేనేగాని భోజనము పెట్టరు. అలాంటి పరిస్థితులు మన రాష్ట్రములో ఉంటున్నప్పుడు కనీసము Iv grade employees కు అయినను ఏదైనా Special allowance ఇచ్చే విషయము ప్రభుత్వం ఆలోచిస్తున్నదా అంటే, అదేమి కన్పించదు. ఏదో నూరు రూపాయలలోపు వారికి, రెండు వందలలోపల వారికి allowance రూపములో పెంచాము అని తృప్తి పడడము తప్పితే. IV gr..de employees ను గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కన్పించదు. ఎందుకంటే, 60 రూపాయలు కనీసపు వేతనాలకైనా వారికి లభించటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తే, ప్రభుత్వమునకు అట్టే ఏమంత అదనపు ఖర్చు ఉంటుందని నేను అనుకోను. ఎందుకంటే తిమ్మారెడ్డిగారు కూడ చెప్పారు. ఏమనిఅంటే ఇంతవరకు Fishermen Co-operative Societies ను ఏర్పాటు చేసిన మాట నిజమే, ఇంతవరకు గ్రామాలలో ఉన్న చెరువులుగాని, కాలవలుగాని, మురుగు కాలవలుకాని Average rental value మీద చేపలు పట్టుకోటానికి అవకాశము కలుగజేశాము. గ్రామాలలోని చెరువులు వగైరా పంచాయితీలకు, మునిసిపల్ area లలోనికి మునిసిపాలిటీలకు వదలి వేశాము, అని అన్నారు. దీనికి కారణము ఏమిచెబుతున్నారంటే, పంచాయితీలకు, మునిసిపాలటీలకు వస్తున్న రాబడి తగ్గిపోతుందట. అందువల్ల చెరువులు వగైరా వదలివేశామని అన్నారు. ఇది ఎట్లా ఉన్నదంటే, ఏదో గుమ్మడి కాయలు పోయేసందును అదిమి పెట్టకుండా

ఆనాలు పోయే సందును అదిమి పెట్టినట్లుగా ఉన్నది. ఇంతేగాక Social Welfare అని ఒక బ్రిహ్మాండమైన పదజాలమును ప్రియోగిస్తున్నాము. Social Welf re అంటే, ఆటవికజాతుల వారిని అభివృద్ధి పరచాలని, అనేకరకముల చేతివృత్తుల వారందరినీ అభివృద్ధి పరచాలని ప్రిభుత్వము అనేక విధములైన సహకారసంఘములను ఏర్పాటు చేసింది. మన రాష్ట్రిములో యింతవరకు 113 L bour Contract Societies ఏర్పాటు చేయబడినవి. అటు ఆంధ్ర ప్రాంతములోగాని ఇటు తెలంగాణా ప్రాంతంలోగాని 113 సొసైటీలు ఉన్నవి. పదివేల రూపాయల వరకు Contract పనులు టెండరులు పిలువకుండ యీసొసైటల వారికే యివ్వాలని ప్రభుత్వం జి. ఓ. పాసు చేసింది. ఇలాంటి జి.ఓ.ను పాసు చేసినప్పటికి, యీ 113 సొసైటీలలోను ఏ ఒక్కటైనా యీ పనులు చేస్తున్నదా అని అడుగుతున్నాను. కనీసము అయిదారు సంఘములైనా పనిచేస్తున్నావా అని అడుగుతున్నాను. అట్టిదేదీ కనుపించదు. అలాంటప్పుడు ప్రభుత్వము ఇలాంటి జి. ఓ. ను పాసు చేసిన ప్రయోజనము ఏమిటి? ప్రభుత్వోద్యోగులు ఎవరైనా ఈ జి. ఓ.ను గౌరవించి పాటిస్తున్నారా అంటే, లేదు అనే విషయాన్ని ప్రభుత్వము ఆలోచించాలి. ఈ 113 లేబరు కాంట్రాక్టు సొసైటీలలోను సుమారు ఒకలక్ష ముప్పది వేలమంది సభ్యులు చేరియున్నారు తరువాత 266 Fishermen Cooperative Societies ఉంటే, అందులో 36 వేల మంది సభ్యులు చేరియున్నారు. అట్లాగే ఒక్క ఆంధ్ర ప్రాంతంలో 280 చేతివృత్తుల సహకారాల సంఘములు ఉన్నవి. అవి నూనెగానుగలవారు కావచ్చు, వడ్రంగిపని చేసేవారు కావచ్చు, లేకపోతే కుండలు తయారు చేసేవారు కావచ్చు, లేక బొమ్మలు తయారు చేసేవారు కావచ్చు. ఈ విధముగ అనేక రకముల వృత్తులవారు వివిధ రకాల సొసైటీలు ఏర్పాటు చేసుకున్నారు. ఇది అంతా amelioration అని అన్నారు. Amelioration అనే పేరుతో కొన్ని లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నాము. అక్కడ రోడ్డు వేస్తున్నాము, ఇక్కడ స్కూలు పెట్టుకున్నాము పంక్తి భోజనములు ఏర్పాటు చేస్తున్నాము అని చెప్పడము తప్ప, రాష్ట్రిములోని పేదజనుల యొక్క ఆర్థిక దుస్థితి చక్కబరచడానికి ఈ సంఘములవారికి పెట్టుబడి ఇస్తున్నారా? ఈ సంఘములవారికి కావలసిన ముడివస్తువుల సరఫరా విషయములో ప్రభుత్వం ఏదైనా శ్రద్ధ తీసుకుంటున్నదా? ఈ సంఘములవారు తయారుచేసిన వస్తువులను అమ్ముకోటానికి ఏదైనా ఏజన్సీ ఏర్పాటు చేసిందా? ఇలాంటి విషయములను గురించి, గవర్నరుగారి ప్రసంగములో ఎక్కడ కనబడక పోవడము వీరియందు ప్రభుత్వం ఎంత నిరాదరణ చూపుతున్నదో స్పష్టపడుచున్నది. ఈ రోజున మన రాష్ట్రిములో వ్యవసాయము తరువాత హెచ్చుమంది జీవితాలకు ఆధారముగ ఉన్న చేతివృత్తులతోబాటు చేనేత పరిశ్రమవల్ల జీవితము గడుపుకుంటున్నవారికి ప్రభుత్వము ఏ విధముగనైనా సహాయము చేస్తున్నదా అంటే, ఏమీలేదు. ఇందాక నారాయణప్పగారు కూడ చేనేత పరిశ్రమకు ఉంటున్న

సాధకబాధకాలను గురించి చెప్పారు. గత మూడు నాల్గు వారములలో నూలుకు ధర విపరీతముగ పెరిగిపోయిందని అన్నారు. రంగులధరలు నాలుగు వందల శాతంపెరిగినవి. ఇంతేకాకుండా గత ఆరునెలలలో మిల్లు బట్టమీద విధించిన Excise సుంకమును 20 కోట్ల రూపాయల మేరకు తగ్గించారు. ఇప్పుడు మనము ఆగస్టునెలలో ఉన్నాము. ఇప్పటికి పండుగ దినములు అన్ని వెళ్ళి పోవడము వల్ల మామూలు మాంద్యము ఏర్పడింది. ఈ రోజున రాష్ట్రము మొత్తము మీద లక్షలమంది చేనేత పారిశ్రామికులవద్ద నిలబడి పోయిన బట్టకు అమ్మకము లేదు, అందువల్ల నిరుద్యోగము ఏర్పడేటటువంటి భయంకర పరిస్థితులు ఏర్పడినవి. ఈ పరిస్థితులు పరిష్కరించటానికి మన ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన బాధ్యత ఉన్నది. ఎందుకంటే, ఈ రోజున దేశము మొత్తము మీద 25 లక్షల చేనేత మగ్గములు ఉన్నవి అనుకుంటే, ఇందులో వింధ్య పర్వతములకు దక్షిణమున మాత్రమే 75 % చేనేత మగ్గములు ఉన్నవి. తక్కిన 25 % వింధ్యపర్వతములకు ఉత్తరమున ఉన్నవి. వింధ్యపర్వతములకు దక్షిణ భాగమున ఉన్న 75 % మగ్గములలో కూడ ఒక్క ఆంధ్ర దేశములోనే అయిదులక్షల చేనేత మగ్గములు ఉన్నవి గనుక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చేనేత పారిశ్రామికుల యందు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని, ఆవతల దక్షిణదేశములో ఉన్నటువంటిన్ని బొంబాయి రాష్ట్రములో ఉన్నటువంటిన్ని ఈ పరిశ్రమలను నిర్వహించే మంత్రులనందరినీ సమావేశ పరచి ఎప్పటి కప్పుడు సంప్రదింపులు జరపకుండా ఇండియా ప్రభుత్వము వస్త్ర పరిశ్రమకు సంబంధించిన అన్ని నిర్ణయములు చేయడము, దాని వల్ల యిక్కడ ఉన్న చేనేత పారిశ్రామికులు నశమైపోవడము జరుగుతున్నది గనుక, ఈ విషయము ఇండియా ప్రభుత్వమువారి దృష్టికి తీసుకుని రావలసిన అవసరము ఉన్నదని నేను గట్టిగా మనవి చేస్తున్నాను.

(Srimathi T. Lakshmikanthamma in the Chair)

కేశవరెడ్డిగారు నిన్న మాట్లాడుతూ కొన్నివిషయాలు చెప్పారు. "తెలంగాణాకు సంబంధించినంతవరకు రైతులకు అట్టే పరపతి సౌకర్యం కలిగించలేదేమో. ఆంధ్రప్రాంతానికి సంబంధించిన రైతులకు విశేషంగా పరపతి సౌకర్యాలు ఏర్పడ్డాయేమో నని" అది సరైనటువంటి భావం కాదని నేను చెపుతున్నాను. ఆంధ్రదేశంలోఉన్న రైతులకు మామూలుగా short term loans యివ్వడం కోసం గాని, M rketing facilities కోసం గాని Reserve Bank of India యిచ్చినటువంటి credit 570 లక్షల రూపాయలు మాత్రమే. కాని, ఆంధ్రదేశంలోఉన్న సహకార సంఘాలలో 8 లక్షల 50 వేలమంది రైతులు చేరిఉన్నారు. 8 లక్షల 50 వేలమంది చేరిఉన్న ఆంధ్రప్రాంతానికి 570 లక్షల credit మాత్రమే Reserve Bank ద్వారా మన ప్రభుత్వం కల్పించింది. 150 వేల సంఖ్యాబలం ఉన్నటువంటి తెలంగాణా

సహకార సంఘాలకు 150 లక్షల రూపాయలు credit యిచ్చారు. కాబట్టి సభ్యుల సంఖ్యాబలాన్నిబట్టి 6 రెట్లు ఎక్కువగా మన ఆంధ్రప్రాంతానికి రావాలి. సహకార సంఘాలలోఉన్న రైతుల సంఖ్యను ఆధారం చేసుకున్నప్పుడు 150 వేల మందికి 150 లక్షల రూపాయలు పెట్టుబడి వచ్చినప్పుడు మన ఆంధ్రప్రాంతంలో ఉన్నటువంటి రైతాంగానికి 900 లక్షల రూపాయలు రావాలి. కాని ప్రభుత్వం మరో 50 లక్షల రూపాయలు credit తెలంగాణాకు యివ్వాలని ప్రయత్నం చేస్తున్నప్పటికికూడా తెలంగాణా బ్యాంకులయొక్క పరిస్థితి సరిగా లేదు. సరైనటువంటి సాధనం లేదు. వాటికి కావలసిన reserves లేవు. అందువల్ల Reserve Bank, నుండి పరపతి తెచ్చుకొనేదానికోసం Government వారు 50 లక్షల రూపాయలకు అదనంగా guarantee యిచ్చినప్పటికి కూడా తెచ్చుకునే పరిస్థితిలో యివ్వాళ తెలంగాణా Apex Bank గాని తెలంగాణా Central Banks గాని లేవు. అయితే ఈ పరిస్థితిలో చేయదగినది లేదా అంటే చేయదగినది ఉన్నది. 4 చిన్న సొసైటీల దగ్గరనుండి అనేక పెద్ద Sugar Factories వరకు, కూడ share capital లో State participation principle ను అంగీకరిస్తున్నటువంటి ప్రభుత్వం యివ్వాళ బలహీనదశలో ఉన్నటువంటి తెలంగాణా Central Banks తెలంగాణా Apex Banks అన్నిటిలోకూడా ఈ State participation అనే principle ను అంగీకరించి వారికి కావలసిన సాధనాన్ని అధికంచేసి అవసరమైన డబ్బు Reserve Bank నుండి తెచ్చి యిప్పించే దానికోసం తప్పనిసరిగా ప్రయత్నం చేయవలసినటువంటి అవసరం ఉన్నదని నేను ప్రభుత్వానికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

*SRI B. V. SUBBA REDDY* : (Koilkuntla):—Madam Chairman, I rise today to break my silence after a long interval to participate in the discussion on the motion before the House. While doing so I would like to bring to the notice of this House the state of lawlessness and insecurity prevailing in the district of Kurnool and also to voice forth the sentiments of a large section of people in my constituency whose feelings have been wounded by the speech of the hon. Chief Minister on the 28th evening of last month at Koilkuntla. So far as the Governor's Address itself is concerned, I shall pass over it with a passing observation that it is nothing more than a telltale and monotonous one giving a resume of all the activities of the Government.

*MR. CHAIRMAN* : I would like the hon. Member to confine himself to the Governor's Address.

*SRI B. V. SUBBA REDDY* : That is exactly what I am going to do. The Governor's Address is a telltale and a mono-

tonous one giving a resume of all the activities of the Government which have already appeared in the Press in the recent days and that deserves neither comment nor compliment but that it richly deserves to be recorded and safely-kept in the pigeon-holes of Government offices.

*(Mr. Speaker in the Chair).*

I now come to the state of lawlessness and insecurity prevailing in the district of Kurnool. The time at my disposal is so brief that I cannot do full justice to this problem except briefly stating the conditions as they exist today. Grave crime is on the increase in the districts of Kurnool and Cuddapah particularly during the last year. Nearly as many as 10 to 12 murders have taken place in the taluk of Nandikotkur only. The hon Chief Minister is very well aware of this state of affairs and in his speeches in Rayalaseema he has been — appealing to the people to stop this internecine strifes and mutual killing. I would only say that it is high time for the Government to realise the gravity of the situation and restore law and order before it is too late. I would submit, in this connection, that the Government will be doing a very wise thing in appointing Peace Committees, if necessary by giving them statutory powers. Unfortunately there is an impression in the minds of the people, that one party is supported by some of the local Congress leaders, and it is up to the Government and the leaders of the Congress to clear this misunderstanding.

Next, I will come to the speech of the hon. Chief Minister delivered on the 28th of July. I do not propose to retaliate or retort in reply to all the odious and detestable statements made in the course of his speech for this is not the proper forum also for me to do so. But I would only bring to the notice of this House and through this House to the people at large several issues which his speech has raised concerning the interests of the general public, and while doing so I do it with a sense of responsibility and a duty which I owe to this House and to the people at large. I must say at once that it is far from my mind to injure the feelings of the gentleman who has made the speech. But, I do so in the hope that this House, which is the sanctuary — rather a zealous guardian, of the rights and liberties of the people, will certainly try to preserve the rights of the people inviolate and untrammeled be it from any man big or small. Sir, I would not refer to the several statements in the speech as most of the extracts have already appeared in the newspapers. The first issue which this speech

has raised is whether the Chief Minister is Chief Minister only for areas where his party followers have been returned and not for areas where the opponents of his party have been returned; the second issue is whether the Chief Minister has got any recognizable right to insult and outrage the feelings of the people who have not voted for his party.

*MR. SPEAKER* : What is the wording for which you are going to object ?

*SRI B. V. SUBBA REDDY* I am just coming to that please.

*MR. SPEAKER* : You are using only adjectives and vituperatives. I cannot allow you to quote the words If they are really offensive, say that they are offensive. You must not use words like 'detestable' and all that. Please quote if there is anything wrong.

*SRI B. V. SUBBA REDDY* : I can quote everything and I have got an extract of the speech also Because I have no time I am not quoting....

*MR. SPEAKER* : You must quote first Whether they are relevant or not, I must decide.

*SRI B. V. SUBBA REDDY* : The statement is : "That because people have not voted for his party, they have no right to make any representations or requests."

*MR. SPEAKER* : Is it published in any responsible newspaper ?

Sri B. V. SUBBA REDDI : Yes, it has been published in a number of newspapers and I was myself present when the speech was delivered.

*MR. SPEAKER* : No, I cannot take cognisance of personal references unless it is..............

*SRI B. V. SUBBA REDDY* : I am not refering to personal references; I am speaking about the rights and privileges of the people. So far as this issue is concerned, I submit, the Chief Minister as the leader of the majority party in this House, occupies a very high and responsible position.

*MR. SPEAKER* : Therefore what is the objection ?

*SRI B. V. SUBBA REDDY*: He is not the Chief Minister only for areas for which people have voted for his party, he is Chief Minister also for areas for which people have not voted for his party.

He holds his office not only for the benefit or advantage of his party followers but for promoting and preserving the rights and privileges and interests of all the people concerned. That is why......

*MR. SPEAKER* : All right.

*SRI B. V. SUBBA REDDY* : On this proposition, I do not think there is any single member in this House who is prepared to differ.

*MR. SPEAKER* : The hon. member is only harping on that sentence. He has said that the hon. Chief Minister has no right to say so. Let him now go to the next point. He cannot dwell on adjectives and vituperatives. He cannot deliver a half-an-hour lecture. For one sentence, he can say two sentences. That is all.

*SRI B. V. SUBBA REDDY* : I will try to finish my speech within ten minutes. I next come to the point whether the Chief Minister has got any right or justification to insult and outrage the feelings of the people ..

*MR. SPEAKER* : What are they ?

*SRI B. V. SUBBA REDDY* : I am submitting please.

*MR. SPEAKER* First quote.

*SRI B. V. SUBBA REDDY* : The Chief Minister has drawn loathsome and invidious comparisons likening the Congress to a cow and the opponents of the Congress to an ass. It has appeared in all the papers including Expess, and Andhra Praba. And he has also....

*MR. SPEAKER* I think I must at this stage intervene. He should not discuss about that here. He has his own platform.

*SRI N. SANJEEVA REDDY*:Let me make the position clear, Sir.

*MR. SPEAKER* : Please wait. If one calls somebody asses and somebody calls dogs, what do we care. Here, this is not the forum. There are two things. First thing is I cannot take into account any oral matters. It must be read. It is a very responsible thing saying 'detestable', 'so outrageous', 'outraging the feelings—I do not know all that. I have very great respect for Mr. Subba Reddi. He has been my longstanding friend. He is one of the leading men. Yet, I cannot allow him to speak orally. If he has anything, let him read it: 'Here is the sentence, Mr. Speaker. I take excep-

tion to it before this House which is the depository, repository and protector of all rights. Is it right ? In that degnified manner, he must go on. He must not make a bazaar speech. So, that is his defined forum. He can talk there. When somebody calls another man an ass, he can call him dog. What is there ? What have I to do ?

Therefore, in that spirit he must talk. This is a dignified House. It is as dignified as the House of Commons. I must protect the dignity of the House against all ordinary bazaar speeches. Let him therefore first quote. He must listen to me and obey me ; Othrwise, I can name him Let him first quote. Let him make a gentlemanly speech saying that the hon. Chief Minister has said so. He should not put any adjectiv s. As he puts more diginity, his words will carry more weight. I shall give the hon. Member five more minutes : let him quote, otherwise, I won't allow him.

*SRI B. V. SUBBA REDDY* : I have quoted..

*MR. SPEAKER* : Where is the paper ? If he has not got the paper, let him not talk.

*SRI B. V. SUBBA REDDY* : Even the hon. Chief Minister who is here, I hope will not deny.

*MR. SPEAKER* : No. I am not here concerned with hon. Chief Minister or hon. Leader of Opposition. Supposing hon. member and the hon. Chief Minister quarrel here, am I to be the judge here (LAUGHTER) ? It is not my business. Even if he tries to explain.. first I am not going to allow it. I am not going to allow this either from the mouth of the hon. Member or from him because we have high principles. He must first read and then it should be published in a very important paper.

*SRI B. V. SUBBA REDDY* : The paper is here. I am sending it for the Speaker's information.

*MR. SPEAKER* : Yes, he has to. Otherwise, he should not talk about this. Let him talk on the Governor's Address. Why should he talk on these things ?

*SRI N. SANJEEVA REDDY* : Mr. Sneaker, Sir, Before he says, let me explain the position. I had no official programme in Koilkuntla ; in the official programm , 'koilkuntla' was not mentioned. I went to Koilkuntla not as Chief Minister or anything of that kind. No programme was

issued at all I went there on the invitation of the Taluk Congress Committee. As a Congressman, I was addressing a meeting there and then naturally I was requesting the people, as a Congressman, to strengthen the Congress. Let it be remembered that no official programme was issued and nobody was informed. Am I not entitled to go there and ask them to strengthen the Congress ? That is all what I am saying. If an official programme was issued and I had gone there with the 'Attahasam' of Chief Minister and all that I can understand

*MR. SPEAKER* : I do not want the hon. Chief Minister's explanation because it is too premature. First, let the hon. member quote ; let me think whether it is serious, whether the hon Chief Minister, who is in charge of 3½ crores of people, did anything against the democratic traditions ; then alone, I have to say. But why should the hon. Chief Minister think of replying when I do not want him to reply now. Let the hon. member please quote that sentence, but let him not use any adjectives. It is against the dignity of the House. Only the relevant words may be quoted.

*SRI B. V. SUBBA REDDY* : I will use adjectives whenever they are necessary. I won't use any invectives.

*MR. SPEAKER* : No. He should not use any adjectives, even if the hon Chief Minister is wrong. Use of words like 'detestable', 'disgusting', I cannot allow.

*SRI B. V. SUBBA REDDY* : The hon. Chief Minister was just now telling that he went there n his individual capacity.

*MR. SPEAKER* : I am not taking notice of what he said. Let the hon member better read. If he has nothing to read, let him sit down.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ; ఈ క్రింది విధముగా వార్తాపత్రికలలో ప్రకటించబడింది.

మీకు ప్రభుత్వం ఏమి సహాయం చేస్తుంది? చేయుమని అడుగుటకు మీకు సిగ్గు లేదా, మీ ఇండ్లను బంగారముగానూ, భార్యలను రంభలగానూ ఎవరు చేస్తారు?

*MR. SPEAKER :* What is that paper?

*SRI. B.V. SUBBA REDDY :* It is Visalandra.

*MR. SPEAKER* : I cannot take cognizance of it (APPLAUSE AND INTERRUPTIONS).

Several hon. members rose —

*MR. SPEAKER* : It is against his group. Therefore, group papers are not . . .(INTERRUPTIONS)

*SRI K. L. NARASIMHA RAO* : On a point of order, Sir.

*SRI B. V. SUBBA REDDY* : So far as that statement is concerned, I have got even Express and also Andhra Pradha...

*MR. SPEAKER* : A neutral paper must be there because Party papers....(INTERRUPTIONS).

An hon. member: How can you say Indian Express comes in that category?

శ్రీ బి. ఎల్లారెడ్డి (బుగ్గారం) : అధ్యక్షా! ఆ పత్రిక 'విశాలాంధ్ర' అని చెప్పగానే "దానిని మేము తీసుకోము" అని అన్నారు మీరు. ఇందుకు కారణం ఏమి? అయితే, 'Indian Express' కూడా సంపూర్ణముగా కాంగ్రెసునే support చేస్తూంటుంది కదా! మరి దాని సంగతేమిటి? మీరు దేనిని ఆధారంగా చెసుకొని 'విశాలాంధ్ర'ను తీసుకోము అని చెప్పారు? ఈ విషయం మీరు తిరిగి ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : 'విశాలాంధ్ర' general గా ఏ విషయాన్నైనా చెబితే నేను serious గా తీసుకుంటాను. కాని, ఆ leaders, ఈ leaders ఒకళ్ళమీద మరొకళ్ళు తిట్టుకొంటున్నట్లు వ్రాస్తుంది. అందువల్ల 'మీకు, వారికి పోట్లాట' అని చెప్పడంలేదంటే ఇంకొక పేపరు ఏదైనా చూపించండి.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఎల్లందు) : అధ్యక్షా! అసలు paper గురించి ఏం quote చేయమని అడుగుతున్నారు. ఆ సమావేశంలో ఒక సభ్యుడు న్యాయంగా హాజరై, విని ఇక్కడకు వచ్చి చెప్పుతూంటే 'నమ్మను' అని మీరు అనడం మన సభాచారానికీ, సభాసాంప్రదాయానికీ ఎంతవరకూ అనుకూలమైనదో ఆలోచించాలని ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : వీరు 'కాదు' అంటున్నారు, వారు 'ఔను' అంటున్నారు. 'సిగ్గులేదా' అనే పదాలు ఆ పత్రికలో ఉన్నాయి. ఆ విధంగా మీరు అన్నారా ముఖ్యమంత్రిగారూ!

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : నేను అనలేదు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : గాడిదకు గడ్డివేసి గేదెను పాలివ్వమని అన్నారో లేదో ముఖ్యమంత్రిగారిని అడగండి, ఇక్కడనే ఉన్నారు.

*SRI N. SANJIVA REDDY :* I will give my reply, let him talk

*Mr SPEAKER :* All right.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి : గాడిదకు గడ్డివేసి గేదెను పాలివ్వమనడానికి సిగ్గులేదా; అని వారన్న విషయం అన్ని పేపర్లలోనూ వచ్చింది. బహుశా వారు కూడా దీనిని ఒప్పుకుంటారనుకుంటాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : సిగ్గులేదా ! అన్నది మాత్రం ఏ పేపర్లోను రాశేదు. ఆ విషయం నేననలేదు. Let me state it on the floor of the House, I did not say that

*SRI B. V. SUBBA REDDY :* I am not saying it. I only read from the Press.

*SRI N. SANJEEVA REDDY :* I thank Mr. Subba Reddi, Sir, for this.

*SRI B. V. SUBBA REDDY :* Certainly, I do not make statements which I do not remember.

*MR. SPEAKER :* I rule the whole thing as out of order. Let him proceed with the subject of Governor's Address ; otherwise, let him not talk.

శ్రీ కె. యల్. నరసింహారావు: ప్రభుత్వం చేసే ప్రతిచర్యనూ విమర్శించే హక్కు మాకు వుంది.

*SRI B. V. SUBBA REDDY:* The feelings of the people have been wounded. I am saying it on behalf of the public. It is not as though I am making any personal reference. Even at the outset I said that. I am not here to wound the feelings of that gentleman.

*MR. SPEAKER :* I am not here to hear election quarrels.

*SRI B. V. SUBBA REDDY :* Please give me five minutes and I shall finish my speech. At least the Chief Minister has been kind enough to accept that statement. The law that the King can do no wrong has passed away with the Kings themselves and the framers of the Constitution have not considered it desirable to extend this immunity to all those people who are now exercising all those kingly powers. But still wherever Mr. Sanjeeva Reddy may be, whether it is in his individual capacity or otherwise, I still consider that he is Chief

Minister wherever he is. I am not a Congressman. He had the kindness even to write to me personally though I am not a Congressman That is the reason why I happened to be present there in that meeting. In that meeting, he has chosen to insult me and a large number of people present by drawing comparisons and calling them something and all that. As one who believes that he is a great and perfect being, free from passions and prejudices, and a finished example of moral excellence and brilliance, wielding unlimited power and authority, he has chosen to insult me and the people, but that does not matter, I believe, it has done me more good than harm which he intended.

*SRI N. SANJEEVA REDDY* : Did I ever mention his name in my whole speech? Let him kindly tell me.

*SRI B V. SUBBA REDDY* : I do not say he mentioned my name—including me and everybody, I am saying. Well, that does not matter because I have taken consolation in the fact, believing in the Darwin's theory of Evolution, that, after all, man is a gregarious animal, that almost all men are meddlesome political animals and also in the belief that those who blame all are as unwise as those who praise all. Now, I would only wish that the hon. Chief Minister does not repeat such instances anywhere in the State, particularly in the Districts of Rayalaseema, more particularly in the Districts of Kurnool and Cuddapah and most particularly in the taluk of Koilkuntla, where the people are made of highly sensible (SRI KALLUR SUBBA RAO: Is it because you are there? )... (INTERRUPTIONS)......You know about the taluk of Koilkuntla where the people are highly sensitive, excitable and of inflammable temperament and they would even risk their lives for the sake of self-respect, as the great Raja Narasimha Reddy did about eighty years ago in the same taluk.

*MR. SPEAKER* Has the hon. member no other point to make? It is some election speech. Threatening in words like 'take care, if you come to my village....etc.' is not good. He should not talk like that. It is as good or as bad as Nandigama or Kurnool or Guntur or Kariamngar. He should not say like that. It is wrong; it is undignified to the whole

House. Bad things are not tolerated anywhere. He is doing a very bad thing in talking like that. I am sorry for Mr. Subba Reddy.

*SRI B. V. SUBBA REDDY* I am so sorry, Sir. I tender an apology ...(INTERRUPTIONS)....It is not my intention at all. You will kindly pardon me.

*MR. SPEAKER* I shall give him 5 minutes, but let him talk about Governor's Address (LAUGHTER)

*SRI B. V. SUBBA REDDY* Even in the beginning itself, I had stated that it is only to be recorded safely and kept in the pigeon-holes of the Government Offices. So, I am not speaking anything about it. I am only speaking about the rights and privileges of the people.

శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ: ఆయన ఏదో ఉపన్యాసంలోకని ఒ మాటను గురించి మాట్లాడుతున్నారు గాని, దీనిలో breach of privilege ఎక్కడ ఉన్నది?

*SRI B. V. SUBBA REDDY* : The Chief Minister comes and says all kinds of things and outrages the feelings. That is what I said. Very well, Sir. I am not taking the time of this House. I would only say—let me be frank in saying—that the Chief Minister holds his position to-day due to his good luck and God's grace. I would only appeal to him to act with more nobility, high sense of duty, justice and impartiality. I venture to offer this advice; not that he and his colleagues are not aware of this, but that it is always good to be reminded of the sayings and doings of great men so that it might serve as a check and corrective when people are likely to go wrong. Let them remember and always bear in mind...

*MR. SPEAKER* : Let him stop that discussion. Let him go to another point, if he has any. 'Chief Minister must be like this' etc.—I cannot allow such references. The whole speech is wrong.

*SRI B. V. SUBBA REDDY* : You remember the sayings of the great American President, Abraham Lincoln, that almost all men are able to stand adversity, but if we want to test a man's character, put him in power. They are all votaries of truth and non-violence ordent and faithful followers of Mahatmaji in whose footsteps they say they are treading.

*MR. SPEAKER* : What does he want me to do?

*SRI B. V. SUBBA REDDY* : Let them only honour those principles by mere practice, than by precept. Otherwise, a nation which has no regard for these eternal and cardinal principles is doomed for ever.

*MR. SPEAKER* : What does he want?

*SRI B. V. SUBBA REDDY* : Thank you, Sir.

*MR. SPEAKER* : The only thing is he went on talking that somebody said something. I should not allow it. Had I known it, I would not have allowed.

I have great respect for 'Vishala Andhra', but when election speeches are mentioned I am not taking Andhra Patrika against Communists or 'Vishala Andhra' against Congressmen. Because they are party papers, they need not be quoted. I have absolutely no disregard or disrespect for 'Vishala Andhra'. It is conducting on a high level and good method. I have great respect for it.

శ్రీ యన్. సంజీవరెడ్డి: అధ్యక్షా, దీనిని గురించి నేను వేరే సమాధానం చెప్పవలసిన అవసరంలేదు. వారు దీనిని వ్యక్తిగతంగా తీసుకున్నట్లున్నారు. నేనీవిషయాన్ని బహిరంగంగా యిప్పుడు శాసనసభలో చెబుతున్నాను - నేను వ్యక్తిగతంగా ఎవరినీ వుద్దేశించి మాట్లాడలేను. Unfortunately he is a good friend of mine. నేనక్కడ political speech చేస్తున్నాను వారు చెప్పే దానిని నేను కాదనడంలేదు. 10 సంవత్సరాలుగా నేనాప్రాంతానికి వెళ్లలేదు. He can understand my regard for him. తాలూకా కాంగ్రెసు కమిటీవారు కోరడంవలన విధిగా వెళ్లవలసి వచ్చింది అంతేగాని ఒక programme వేసుకొని నేను Chief Ministerగా అక్కడికి వెళ్లలేదు. నేనొక Congressmanగా అక్కడికి వెళ్లాను. వెళ్ళేముందు అక్కడి M.L.A.కు తెలుపకుండా వెళ్లడం బాగుండదని personalగా వారికి letter వ్రాశాను కూడా. ఏదైనా ఒక పార్టీకి ఒక policy, ఒక programme ఉండాలి అలాగే కాంగ్రెసు పార్టీకి ఒక policy, ఒక programme వుంది. దీనిని బలపర్చండి అని నేనక్కడ emotionalగా political speech చేస్తున్నాను. వ్యక్తిగతంగా ఎవరినీ వుద్దేశించి మాట్లాడలేదు.

Naturally, I did not intend to offend him. If he is willing to take this explanation, I will be very happy. I did not take Mr. Subba Reddi as such. I was only expressing my views about independents and political parties.

*SRI B. V. SUBBA REDDY* : I am thankful to the Chief Minister, Sir.

*MR. SPEAKER* : Both the hon. member and the Chief Minister may adjust themselves outside. They both are friends. (Laughter) I have nothing to do.

* శ్రీ ఏ. ఎరుకునాయుడు (సాలూరు) : గవర్నరుగారి ఉపన్యాసంలో నాలుగు లక్షల టన్నుల 5½ లక్షల వరకు అధికాహారోత్పత్తి సాధించబడిందని ఇంకనూ 7½ లక్షల టన్నుల పైచిల్లర అధికోత్పత్తి జరుగవలసి ఉన్నదని ఉటంకించబడియున్నది. మైనర్ ఇరిగేషన్ స్కీములకు ఎక్కువ మొత్తాలు కేటాయించామని తెలిపినారు. కాని ప్రభుత్వ అధికారులు మైనర్ ఇరిగేషన్ విషయంలో ఎక్కువ శ్రద్ధ చూపడంలేదని చెప్పవలసి వుంటుంది. సుమారు రెండు సంవత్సరాల క్రితం గండ్లుపడ్డ చెరువులకు ఈ నాటికి మరమ్మత్తు చేయలేదు. అధికారులను అడుగగా వారు allotment రాలేదని చెప్పుచున్నారు. ఇక్కడ మంత్రుల ఉపన్యాసాలలోను, గవర్నర్ ప్రసంగంలో డబ్బు కేటాయించామని చెప్పుతుంటారు. లెక్కలలో అనేకవేల టన్నుల అధికోత్పత్తి సాధించామని చెప్పుతూ ముఖ్యంగా పాత areas లో పండవలసిన పంట విషయంలో ప్రభుత్వం శ్రద్ధచూపక పోవడం విచారకరమైన విషయం. విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో నీటివనరుల మరమ్మత్తు జరుగకపోవుటవల్ల మామూలుగా పండవలసిన పంటకూడ పండకుండా పోతున్నది.

గవర్నర్‌గారి ఉపన్యాసంలో ఐదు చెరుకు ఫ్యాక్టరీలను కో-ఆపరేటివ్ పద్ధతి మీద ఏర్పాటు చేస్తున్నామని చెప్పినారు. ఫ్యాక్టరీవారుల, చెరుకు ఉత్పత్తిదారుల మధ్య ఉన్న సమస్యలను తీర్చకుండా ఎన్ని ఫ్యాక్టరీలను నెలకొల్పినా ప్రయోజనం శూన్యం. కర్నూల్‌లో ప్రభుత్వం నడచుచున్నప్పుడు టి. యన్. వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షుడుగా ఒక కమిటీని ఫ్యాక్టరీవారుల, ఉత్పత్తివారుల మధ్య ఉన్న తగవుల పరిష్కార నిమిత్తం నియమింపబడినది. వారు అన్ని ప్రాంతాలు పర్యటనచేసి సుమారు 20 30 సూచనలుచేసి యున్నారు. ఆ సూచనలపై ఎలాంటి చర్య తీసుకోకపోవడం విచారకరంగా యున్నది.

అనేక మెడికల్ కాలేజీలను ప్రారంభించుచున్నట్లు తెలిపారు. కాకినాడలోను, వరంగల్‌లోను రెండు ప్రైవేటు కాలేజీలను ఏర్పాటు చేస్తున్నట్లుగూడ తెలిపారు. కాని వీటివల్ల ప్రజలకు ఏమాత్రం లాభం చేకూరుతున్నదో గమనించాలి. నూటికి 75 మంది ప్రజలు గ్రామాలలో ఉన్నారు. ఈ కాలేజీలలో ఉత్తీర్ణులైన డాక్టర్లు ఎంతమంది గ్రామాలకు పోయి పని చేయుచున్నారు? గ్రామాలలోని ఆస్పత్రులలో డాక్టర్లు లేరు. తగిన మందులు లేవు. గ్రామీణ ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమైనచో ఈ కాలేజీల నుండి ఉత్తీర్ణులైనవారు గ్రామాలలో కనీసం 4,5 సంవత్సరాలు పని చేయనిదే డిగ్రీ ఇవ్వకూడదని ఒక షరతు పెట్టాలి. అప్పుడే ఈ కాలేజీలపై పెట్టిన ఖర్చుకు విలువ ఉంటుంది.

Rural dispensaries లో అర్థమం కొంతకాలం పనిచేసి తీరవలయునని ఒక షరతును విధించవలసింగా Indian Medical Council వారికి సిఫార్సు చేయువలయును. శ్రీకాకుళం జిల్లా సాలూరు తాలూకాలో మూడు rural dispensaries ఉన్నాయి. వాటిలో ఒక్కదానిలో గూడ డాక్టరు లేదు. ఒకాయన పెద్ద పరీక్ష ప్యాసై ఇంకొక చోటికి వెళ్ళిపోయారు. ఒకాయన ప్రమోషన్‌మీద వెళ్ళిపోయారు. మూడవ డాక్టరు ట్రాన్సఫర్ చేయబడ్డారు. కర్నూలులో ఉన్నప్పుడు ప్రభుత్వం డిగ్రీ రిజిస్ట్రేషన్ బిల్లును ప్యాస్ చేసినది. ఆ బిల్లుక్రింద ఎంతమంది రిజిస్టర్డ్ రూరల్ డిస్పెన్సరీలలో పనిచేయుచున్నారో తెలియదు. ఆ బిల్లు అసలు అమలులోకి వచ్చినదీ, లేనిదీ తెలియుదు.

తరువాత tribal people కు అనేక సౌకర్యములు కలుగజేస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వ నిర్వచనం ప్రకారం ఏజెన్సీ ప్రాంతాలలో ఉండువారే ట్రైబ్సు క్రింద వస్తున్నారు. కాని కొంతమంది plains లలో గూడ ఉన్నారు. కొండజాతులకు సౌకర్యం కలుగజేయడమే ప్రభుత్వ ఉద్దేశ్యమైనప్పుడు వారు ఎక్కడ నివసించుచున్నా వారికా సౌకర్యం కలుగజేయాలి. ఏజెన్సీ ప్రాంతాలలో జనాభా చాలా తక్కువ. కాబట్టి కొండ జాతులవారు ఉన్న అన్ని ప్రాంతాలను ఏజెన్సీలుగా declare చేసిననే అందరికి లాభకరంగా ఉంటుందని మనవి చేయుచున్నాను.

శ్రీకాకుళం జిల్లాకు ప్రాణప్రదమైన వంశధారా ప్రాజెక్టు ఎప్పటికప్పుడే ప్రారంభించబోతున్నట్లు చెప్పుతూ వస్తున్నారు. త్రివేదిగారు గవర్నరుగా ఉన్నప్పుడు కూడ ఐదారు మాసాలలో ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. కాని ఇప్పుడు గవర్నర్‌గారి ఉపన్యాసంలో investigation జరుగుతున్నట్లు తెలియజేశారు. ఈ స్కీమును take up చేయుటలోగల ఆటంకాలేమిటో వివరాలను గవర్నరుగారి ఉపన్యాసంలో తెలుపనందున ప్రజలకు చాలా నిరుత్సాహం కలిగింది. ఇతర ప్రభుత్వాలతోను కేంద్రంతోను సంప్రదించి త్వరలోనే ఈ ప్రాజెక్టును అనుమతి జరుపగలదని ఆశిస్తున్నాను.

**The House then adjourned till Half Past Eight of the Clock on Wednesday, the 13 th August, 1958.**